అభివృద్ధికి సహకరించాలి



జగిత్యాల కలెక్టర్ శరత్

వివరాలు 9 లో



మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి- మంచిర్యాల- కొమురంభీమ్

గురువారం 4 జనవరి | 2018 | పేజీలు : 16





దేశానికే తెలంగాణ ఆదర్శం

- ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం
- అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రం
- సాగుకు నిరంతర విద్యుత్ ఘనత కేసీఆర్‌దే
- 24 గంటల కరెంట్ మాములు విషయం కాదు
- అసాధ్యం అనుకున్నది సుసాధ్యం చేశాం
- రైతన్నల కోసం పక్కరాష్ట్రం నుంచి కొనుగోలు
- హుజూరాబాద్‌ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం
- రాష్ట్ర ఆర్థిక, శాఖ మంత్రి ఈటల రాజేందర్
- వీణవంకలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మంత్రి

కరీంనగర్ బ్యూరో,మనం న్యూస్: హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాన ని, ఆర్హులైన నిరుపేదలందరికి డబుల్‌బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని పౌర సరఫరా, ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ చెప్పారు. బుధవారం ఎంపీ వినోద్‌కుమార్‌తో కలిసి వీణవంక మండలంలో పలు అభివృద్ధి పను లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తొలుత మండలంలోని గంగారం గ్రామంలో 20 డబుల్ బెడ్‌రూం ఇళ్లకు మంత్రి శంఖుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అలాగే 13లక్షలతో మంజూరు అయిన మిగతా 2లో...

పాలనపై పట్టు

అధికారులకు ఉంటే ఒట్టు



జిల్లా కార్యాలయం ముందు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు (ఫైల్)

- ఇన్‌ఛార్జి కలెక్టర్, రెవెన్యూ ఉద్యోగుల మధ్య కొరవడిన సమన్వయం
- కుంటుపడిన అభివృద్ధి
- కొత్త కలెక్టర్ రాకతో గాడిన పడుతుందనే ఆశాభవం

2 లో



మురికి మున్సిపాలిటి

- ఎక్కడ చూసినా చెత్తా, చెదారమే
- సర్వేక్షన్‌లో సైతం నిర్లక్ష్యమేనా..?
- కరవైనా ఉన్నత అధికారుల నిఘా

9 లో

టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి ఈటెల

జమ్మికుంట మనంన్యూస్ (జనవరి 3): టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏబూషిప్రభాకర్(52)గుండెపోటుతో బాధ పడుతూ హైద్రాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలోచికిత్స పొందుతు బుధవారం ఉదయం మృతి చెందిన సంఘటననగరపంచాయతీపరిధిలోని మోత్కులగూడెం గ్రామంలో చోటుచే సుకుంది. ప్రభాకర్అంత్యక్రియలకు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేందర్ పాల్గొని కుటుంబసభ్యులను మృతికి గత కారణాలను అడిగి తెలుసు కొని ఓదార్చారు. మృతుని కుమార్తె స్పందన అంత్యక్రియలు చేయగా గ్రామస్తులను కంటతడి పెట్టించింది. మంత్రి వెంట ఈటెల సతీ మణి జమునారెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంపత్‌రావు, కుమా రస్వామి, ఈటెల భద్రన్న, సహకారసంఘాల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తక్కళ్ళపెల్లి రాజేశ్వర్‌రావు ,మార్కెట్, నగరపంచాయతి, ఇల్లందకుంట దేవస్థాన ఛైర్మెన్లు పింగిలి రమేష్,పోడేటి రామస్వామి, ఎక్కటి సంజీవరెడ్డి, జడ్పిటిసి ఆరుకాల వీరేశలింగం,టిఆర్ఎస్ అర్బన్ అధ్యక్షులు పొనగంటి మల్లయ్య, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షులు కట్కూరి యుగేం దర్‌రెడ్డి, ఎంపిటిసి ఏబూషి రామస్వామి, బిసి సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి టంగుటూరి రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఇల్లందకుంట దేవస్థాన ధర్మకర్తల మండలి సమావేశం

ఇల్లందకుంట -మనంన్యూస్ (జనవరి3): మండలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయ ఆవరణంలో దేవస్థాన ధర్మకర్త మండలి అత్యవ సర సమావేశాన్ని బుధవారం దేవస్థాన ఛైర్మెన్ ఎక్కటి సంజీవరెడ్డి అధ్యక్షత న దేవస్థాన కార్య నిర్వహణాధికారి కె.సులోచన నిర్వహించారు. ఈ సమా వేశంలో దేవాలయ ఆవరణంలో మిగిలిపోయిన పనులు ,భక్తుల సౌకర్యా ర్థం చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనుల గుర్చి చర్చించి తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కంచర్ల రవి, కనుకుంట్ల అరవింద్, తాళ్ళపెల్లి శ్రీలత, విష్ణుమూర్తి, జున్నుతుల శంకర్‌రెడ్డి, రేణికుంట్ల రవిందర్, చిటుమల్ల శ్రీమన్నారాయణ, పంజాల సంతోష్, అర్చకులు శేషం రామాచార్యులు తదితరులు ఉన్నారు.

ఘనంగా సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలు

ఇల్లందకుంట -మనంన్యూస్ (జనవరి 3): మండలంలోని టేకుర్తి పాఠశా లలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడకలను ఘనంగా నిర్వహిం చారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ సందర్భం గా పాఠశాలలోని ఉపాధ్యాయులు మహిళ ఉపాధ్యాయురాలిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయి ఎందరో స్త్రీలు చదువుకోవాలని ఉద్దేశంతో పాఠశాలలను నెలకొల్పిన ఘనత పూలే కే దక్కిందని వారు కొనియాడారు. నేటి బాలికలు పూలే ను స్ఫూర్తిగా తీసుకొని ధైర్యంతో ముందడుగు వేసి భవిష్యత్ లో ఉన్నత మైన స్థానంలో ఉండాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి 187 జయంతి వేడుకలు

వాంకిడి, జనవరి 3, (మనం న్యూస్) : వాంకిడి మండలంలోని ఇందాని గ్రామంలో సావిత్రి బాయి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పటేల్ వాడ్కురే లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా వచ్చి జ్యోతిపూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి కమిటి అధ్యక్షురాలు కమలబాయి, యువజన సంఘ అధ్యక్షులు గుర్నులే, మారుతి, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి, యువజన సంఘం తరుపున ప్రథమ, ద్వితీయ బహుమతులు అందించారు.

శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలి

కౌటాల, జనవరి 3, (మనం న్యూస్) : శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలని కౌటాల సిఐ దుబ్బటి మోహన్ అన్నారు. బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు అన్ని ఇధాల సహకరించాలని, శాంతి భద్రతలకు ఏలాంటి ముప్పు వాడకుండా ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు. కౌటాల సర్కిల్‌లోని కౌటాల, సిర్పూర్ టి, చింతలమానెపల్లి, బెజ్జూర్ మండ లాల్లోని ప్రజలు శాంతి యుత వాతారణానికి సహకరించాలని, పోలీసులు ఏళ్లవేళలా ప్రజలకు చేరువలో ఉంటారని, గ్రామాల్లో ఏలాంటి సమస్యలు తలెత్తినా గ్రామ పోలీసు అధికారులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. ప్రజలు ఏలాంటి సమయాల్లోనైనా పోలీసులను ఆశ్రయించవచ్చు నని, ప్రజలు వారి సమస్యలను నేరుగా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు అని, మద్య వర్తుల వద్దకు వెళ్ళకూడదని ఆయన అన్నారు. ఆయన వెంట ఎస్సై అశోక్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

దేశానికే తెలంగాణ ఆదర్శం

(మొదటిపేజీ తరువాయి)

గ్రామపంచాయితి భవన నిర్మాణానికి శంకుస్థాపన, మండల కేంద్రంలో 1.54 కోట్లతో చెక్ డ్యాంను మంత్రి ప్రారంభించారు. అలాగే వీణవంక నుండి రామకృష్ణాపూర్ గ్రామాల మధ్య వాగుపై 2.50 కోట్లతో నిర్మించిన చెక్ డ్యాం ను మంత్రి ప్రారంభించారు.అనంతరం వీణవంక మండల కేంద్రంలో 16 లక్షలతో మంజూరు అయిన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి మంత్రి శంఖుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత అభివృద్ధికోసం అందరం ఆరాటపడ్డామని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల బాధలు పట్టించుకోలేదని, ప్రతి సంవత్సరం రైతు లకు 2,3 గంటల విద్యుత్ మాత్రమే సరఫరా చేసేదని తద్వారా అన్నదాత లకు ఒరిగింది ఏమీ లేదని విమర్శించారు. తెలంగాణ ఆవిర్భావం అనం తరం రైతులకు 24గంటల కరెంటు ఇవ్వాలని సంకల్పం తీసుకున్నామని, 24గంటల కరెంటు సరఫరా మామూలు విషయం కాదని పేర్కొన్నారు. రాయ పూర్ నుండి 3.90రూలకు ఒక యూనిట చొప్పున విద్యుత్ కొనుగోలు చేశా మని మంత్రి తెలిపారు.

దేశానికే తెలంగాణ ఆదర్శం..

ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి అన్నారు. పార్లమెంట్ సభ్యులు బోయిన్‌పల్లి వినోద్ కుమార్ మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఉద్యమస్ఫూర్తితో అభివృద్ధి పథంలో తీసుకెళు తున్నామని అన్నారు.వ్యవసాయానికి ముఖ్యంగా కరెంటు అని,గత ప్రభుత్వా లు 24 గంటల విద్యుతు సరఫరా అసాధ్యం అన్నారని దానిని సుసాధ్యం



చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని అన్నారు.రాబోయే రోజులలో రా ష్ట్రంలో మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఉంటుందని అన్నారు.రాష్ట్రంలో యాదా ద్రి, భద్రాద్రి,ఎన్టీపీసీలలో పవర్‌ప్లాంట్ నిర్మిస్తున్నారని తెలిపారు.తెలంగాణ వచ్చిన తర్వాత జాతీయ రహదారులను మంజూరు చేయించామని కరీం నగర్ నగరానికి నాలుగు దిక్కుల జాతీయ రహదారులు ఉంటాయని అన్నారు.ఈకార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య,రోడ్లు,భవనాల శాఖ ఇఇ రాఘవచారి,జిల్లా ఇరిగేషన్ అధికారి,జెడ్పీటీసిలు,ఎంపీపీలు సర్పంచ్‌లు తదితరులు పాల్గోన్నారు.





పాలనపై పట్టు అధికారులకు ఉంటే ఒట్టు



పెద్దపల్లి ప్రతినిధి (మనం న్యూస్) : పెద్దపల్లి జిల్లాలో జిల్లా పాలనాధికారి రెవెన్యూ ఉద్యోగుల మధ్య సమన్వయ లోపంతో జిల్లా పరిపాలన గడి తప్పింది.గత 2016 ఆక్టోబర్10న దసరా రోజున పెద్దపల్లి నూతన పెద్దపల్లి నూతన జిల్లాగా ఏర్పాడిన తర్వాత తొలి జిల్లా కలెక్టర్‌గా అలుగు వర్షిణి నియమితులై సమర్థవంతంగా పనిచేశారు. ఆమె జిల్లా కలెక్టర్‌గా పని చేసిన 6నేలల్లో తన దైన శైలిలో పని చేసి డైనమిక్ కలెక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు.గత ఏప్రిల్‌లో ఆమె బదిలీ కావ డంతో జాయింట్ కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డిని ఇంచార్జి కలెక్టర్‌గా నియమించారు.ప్రభుత్వ పథకాలను జిల్లాలో పరుగులు పెట్టించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి లో మంచి మార్కులు కొట్టేయాలని భావించిన ఆయన అధికారులపై ఒత్తిడి పెంచారు. ప్రతిని త్యం సమావేశంలో అధికారులు ఆర్థర్లు వేస్తు ఉం డేవారు.అవినితి ఆరోపణలు ఎదుర్కొన్న అధికా రులను సస్పెండ్ చేయడం,విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ షోకాజు నోటిసులు జారీ చేయడం రెవెన్యూ అధికారులు,ఉద్యోగులు జీర్ణించుకోలేకపోయారు.దినితో జిల్లా పాలానా ధికారి, రెవెన్యూ అధికారులు,సిబ్బంది మధ్య వైరిభావం ఏర్పడింది.సస్పెన్షన్లు,షోకాజు నోటిసు లకు వ్యతిరేకంగా పెన్‌డౌన్ చెపాట్టారు.జిల్లా కార్యాలయం ముందు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు.దీనితో రెండు రోజుల పాటు జిల్లాలో పాలన స్తంభవించింది.ఇంచార్జి కలెక్టర్‌గా విధులు నిర్వహించిన ప్రభాకర్‌రెడ్డి డిసెంబర్31న పదవి విరమణ పొందడంతో జిల్లా రెవెన్యూ అధికా రులు ఊపిరి పిల్చుకున్నారు.ఆయన స్థానంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్‌ను నియ మించగా ఆయన డిసెంబర్31న మంచిర్యాల తన కార్యలయం నుండి ఆన్‌లైన్‌లో చార్జి తిసు కొని, మంగళవారం పెద్దపల్లికి వచ్చి విధుల్లో చేరారు. అదేరోజు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా శ్రీదేవసేనను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేసింది.ఇంచార్జి పాలనతో ఇబ్బందులు తప్పవని భావిస్తున్న జిల్లా ప్రజలకు రాష్ట్ర ప్రభు త్వం పూర్తిస్థాయి కలెక్టర్‌ను నియమించి అనాటి కాలంలోనే తిపికబురందించింది.అలాగే ఇంచార్జి డిఆర్‌ఓగా ఉన్న అశోక్ కుమార్‌ను తప్పించి మం థని ఆర్డీఓ పద్మయ్యకు డిఆర్‌ఓగా అదనపు బా ధ్యతలు అప్పగించారు.జిల్లా కలెక్టర్‌గా వస్తున్న శ్రీదేవసేన జిల్లా పరిపాలనను గాడిన పేడుతుం దని జిల్లా ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆమె నూతన జిల్లాల ఏర్పాటుకు ముందు కరీం నగర్ జాయింట్ కలెక్టర్‌గా పనిచేసి ప్రాజెక్టుల భూసేకరణలో కిలకభూమి పోషించారు.పెద్దపల్లి జిల్లాపై అవగాహన కలిగి ఉన్నారు.2008 ఐఎఎ ఎస్ బ్యాచ్‌కు చెందిన ఆమె జిహెచ్ఎంసి అదనపు కమీషనర్‌గా,ప్రపంచ బ్యాంకు మానవ వనరుల విభాగంలో ఓఎస్డిగా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థల కార్యదర్శిగా పనిచేసిన అనుభావంతో జిల్లా పరిపాలనను చక్కదిద్దు తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



దేశంలో తొలి ఆదర్శ

ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే

- సావిత్రి ఆశయ సాధనకు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సతీమణి ఈటల జమునారెడ్డి



సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళర్పిస్తున్న దృశ్యం

హుజూరాబాద్, మనంన్యూస్ :భారతదేశంలోనే ప్రముఖ సంఘ సంస్కర్తల్లో సావిత్రి భాయి పూలే ఒకరని దేశంలో తొలి ఆదర్శ ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన సేవలు ఎనలేవని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేందర్ సతీమణి ఈటెల జమునారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని జ్యోతిరావుపూలే చౌరస్తాలో స్వేరోస్, ప్రజా సంఘాల అధ్వర్యంలో నిర్వహించిన సావిత్రి భాయి పూలే 187వ జయంతి వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జమునారెడ్డి మాట్లాడుతూ... సావిత్రి భాయి పూలే ఎన్నో వ్యయాప్రయాసాలకు ఓర్చి దేశంలోనే మొదటి మహిళ ఉపాధ్యాయ రాలుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించిందని కొనియాడారు. జ్యోతిరావు పూలే సహచర్యంలో బాల్యం నుండే పట్టుదల, జిజ్ఞాస కల్గిన సావిత్ర భాయి పూలే ఆదర్శ విప్లవ స్త్రీ అని పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే చేసిన పోరాటాల ఫలితంగానే కింది స్థాయి జాతుల మహిళలకు విద్యావకాశాలు లభించాయని పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే, సావిత్రి భాయి పూలేలు సాంఘీక విద్య విప్లవానికి తమ శక్తినంత దారపోశారని అన్నారు. విద్య లేక వివేకం లేదని, నీతి లేక పురోగతి ఉండదని, సంపద లేక శుద్రులు, స్త్రీలు వెనుకబడిపోయారని అన్నారు. భారతీయ సంఘ సంస్కర్తగా, ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన మరువలేనివన్నారు. విద్య ద్వారానే స్త్రీలకు విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన సావిత్రి భాయి పూలే బాలికల విద్య కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. మనువు పెట్టిన అంక్షాలన్ని నిజం కాదని ప్రజలను చైతన్య పరుస్తూ రండి చదువుకొండని ప్రచారం చేస్తే బాలికలను పాఠశాలకు తీసుకెళ్ళారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఎడవెల్లి కొండల్‌రెడ్డి, తహశీల్దార్ వెంకట్‌రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ నాంపెల్లి సమ్మయ్య, జెఏసి నాయకులు అవునూరి సమ్మయ్య, వంగల హన్మంత్‌గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఖాళీక్ హుస్సెన్, ప్రజా సంఘాల నాయకులు రొంటాల బుచ్చయ్య, వేల్పుల విజయ్‌కుమార్, పసుల స్వామి, వేల్పుల ప్రభాకర్, తునికి సమ్మయ్య, రాజు, వామన్, జన్ను స్వరూప, ప్రధానోపాధ్యాయురాలు సత్యలక్ష్మీ, ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డ్ గ్రహీత అనురాధ, స్వేరోస్ నాయకులు మోరె సతీష్, మేకల రవీందర్, ఎర్ర రాజు, మర్రి ఉదయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కందుగులలో...

హుజూరాబాద్ మండలంలోని కందుగుల గ్రామంలో సావిత్రి భాయి పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఇమ్మడి సుగుణ-ఎల్లేష్ మాట్లాడుతూ..... మహిళలకు చదువు అవసరం లేదనే పురుషాధిక్యత సమాజాన్ని సవాల్ చేస్తూ అనేక ఇబ్బందులు, అవమానాలు, దాడులు ఎదుర్కొని మహిళలకు పాఠశాలలు ఏర్పాటు చేసిన మహనీయురాలు అని కొనియాడారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో మహిళలు ఎదుగాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. బాలికలను ఉన్నత చదువులు చదివించడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ, స్వరూప, రజిత, గడిపె స్వరూప, బెల్లి స్వప్న, నాయకులు చిట్యాల మాధవరెడ్డి, వెంకట్‌రెడ్డి, శీలం కుమార్, క్రిష్ణారెడ్డి, కనకరాజం, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పూరి జగన్నాథ్‌రాక కోసం నిరీక్షిస్తున్న వీరాభిమాని



పూరి జగన్నాథ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న పూరి ఆకాష్ (ఫైల్ ఫోటో)



స్వంత ఖర్చులతోయువకుడు ఏర్పాటు చేసుకున్న పూరి జగన్నాథ్ విగ్రహం

చిగురుమామిడి, జనవరి, 3 (మనం న్యూస్) : మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన పల్లపు ప్రభాకర్ అనే యువకుడు ప్రముఖ సినీ దర్శకుడు పూరీ జగన్నాద్ వీరాభిమాని... డిగ్రీ పూర్తి చేసిన ప్రభాకర్‌ది మధ్య తరగతి కుటుం బం. ఇద్దరు అన్న లు, ఒక్క అక్క ఉన్నారు. చిన్ననా టి నుండి పూరీ జగన్నాద్ సిని మాలంటే వేలం వెర్రిగా విడుదలై న మొదటి రోజు నే టిక్కెట్లు ఎలా గోలా సంపాదిం చి థియేటర్‌లో మొదటి ఆటను చూసి ఆనందించే వాడు. అయితే ఇ లా వీరాభిమానం ఉంటే మహా అయి తే ఐదు లేదంటే ప దిసార్లు సినిమాను చూసి ఆనందిస్తా రు... కానీ ప్రభాక ర్ మాత్రం పూరి జగన్నాథ్ సినిమా లలో కొన్నింటిని వందసార్లు చూశా నని ప్రభాకర్ మ నంతో చెబుతున్నా డు. పూరీపై వల్ల మాలిన అభిమానా న్ని పెంచుకున్న ప్ర భాకర్ కరీంనగర్ లోని ఓ కళాశాల లో ఓవైపు డిగ్రీ చ దువుతూనే మరో వైపు సెలవు రోజుల్లో గ్రామంలో కూలీ పనులకు వెళ్లేవాడు. అలా కొద్ది నెలలపా టు కష్టపడి 50 వేల రూపాయలు జమచేసుకున్నాడు. ఈ డబ్బులతో హుస్నాబా ద్ మండలం పందిల్ల గ్రామంలో విగ్రహాలు తయారుచేసే సత్యనారాయణ వద్దకు వెళ్లాడు. అలా తాను కూలికి వెళ్లగా వచ్చిన 50 వేల రూపాయలతో పూరీ జగన్నాద్ విగ్రహాన్ని అం దంగా తయారు చేయించి మురిసిపోయాడు. ు. దేవుడి ఫోటోకు బదులుగా పూరి జ గన్నాధ్ పోటోను జేబులో ఉంచుకునే ప్రభాకర్ సినీ హీరోలకే విగ్రహాలు ఏర్పా టు చేయడం చూసి దర్శకు డైన పూరీ జగన్నాద్‌కు ఎం దుకు విగ్రహం ఏర్పాటు చే యకూడదనే ఉద్దేశంతో తన పై ఉన్న పిచ్చి అభిమానం తో పూరి విగ్రహాన్ని తన స్వంత ఇంటి ఆవరణలో త యారు ఏర్పాటు చేయించు కున్నాడు.. ఎలాగోలా ఈ విషయాన్ని పూరీ జగన్నాద్‌కు చేరవేశాడు. అలాగే పూరీ జగన్నాద్ పేరును కరీంనగర్‌లోని స్టార్ టాటూ సెంటర్‌లో తన కుడి చేతిపై పచ్చబొట్టు పొడిపించు కున్నాడు. అలా అభిమానం పెంచుకున్న ప్రభాకర్ ఇచ్చిన సమాచారంతో తాను అందుబాటులో లేకున్నా పూరి తనయుడు ఆకాష్‌ను విగ్రహవిష్కరణకు పంపిం చాడు. ఆకాష్ చేతుల మీదుగా ఆవిష్కరించిన విగ్రహాన్ని చూసేందుకు త్వరలోనే వస్తానన్న పూరీ జగన్నాద్ రాక కోసం ఏడాది కాలంగా ప్రభాకర్ ఎదురు చూస్తూనే ఉన్నా డు...... సో... ఇకనైనా ఈ వీరాభిమాని కోరిక నెరవేర్చేందుకు కొండాపూర్‌కు ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాద్ రావాలని....ఎన్నటికైనా విగ్రహం స్థానంలో గుడికట్టి తీరుతానంటున్న ప్రభాకర్ కోరిక నెరవేరాలని ఆశిద్దాం....

స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా వార్డుల సందర్శన



మురికి కాలువను పరిశీలిస్తున్న వైస్‌పర్సన్, కమిషనర్

వేములవాడ, జనవరి 3, మనం న్యూస్: వేములవాడ నగరపంచాయితీ చైర్‌పర్సన్ నామాల ఉమా, కమీషన్ జగద్వీర్‌గౌడ్‌లు స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా బుధవారం 3 వార్డులను సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 3, 10, 12 వార్డులలో రోడ్ల వెంట చెత్తవేస్తున్న స్థలాలను పరిశీలించి అక్కడ చెత్తవేయకుండా మెప్మా మహిళలతో అవగాహన కల్పించారు. చెత్తను నగరపంచాయితీ ట్రాక్టర్‌లో వేయాలని ప్రజలకు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దుకాణాలు నిర్వహిస్తున్న వ్యాపారులను చెత్తను రోడ్లపై డ్రైనేజిలలో పడేయకుండా డబ్బాలలో వేయాలని తెలిపారు. వారి వెంట కౌన్సిలర్ జంగం రాజేందర్, ఏఈ నర్సింహస్వామి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

క్రాఫ్‌హాలిడే కింద రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

-బీజేపీ సీనియర్ నాయకుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న గుజ్జుల రామకృష్ణారెడ్డి

వేములవాడ, జనవరి 3, మనం న్యూస్: రైతులకు నష్టపరిహారం అందజేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రూ. లక్షా 50 వేల ఎకరాలకు నీరందిస్తామని ఇచ్చిన హామీలో రాష్ట్రప్రభుత్వం మ్యాడారం చెరువును రిజర్వాయర్ మార్చేక్రమంలో చెరువు కట్టను తెంపడంతో ఆ ప్రాంతవాసులకు ఎకరాన 20 వేల చొప్పున క్రాఫ్ హాలిడే కింద నష్టపరిహారం చెల్లించాలని అందజేసిందని ఇదే క్రమంలో వేములవాడ, గంగాధర ప్రాంత రైతులకు కూడా ప్రభుత్వం క్రాఫ్ హాలిడే కింద నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఉన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

జన్నారం, జనవరి 3, (మనం న్యూస్) : మండల కేంద్రంలోని వికాస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా పైడిపల్లి గ్రామంలో నిర్వహిస్తు ఎన్ఎస్ఎస్ శిబిరం బుధవారంతో ముగిసింది. గత వారం రోజులుగా గ్రామంలో స్వచ్ఛ్ భారత్, పరిశుభ్రత, పచ్చదనం తదితర కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చేపట్టారు. చివరి రోజు అయిన బుధవారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అంజిత్‌రావు, ఎన్ఎస్ కో-ఆర్డినేటర్ సతీష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల సౌకర్యర్థం వంతెన ఏర్పాటు చేయాలి

ముత్తారం,జనవరి 03, మనంన్యూస్ ః రైతుల సౌకర్యార్థం కోసం వంతెన ఏర్పాటు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేసారు. గురువారం శ్రీపాధ ఎల్లంపల్లి ప్రాజెక్టు కెనాల్ రైతుల కోసం వంతెన ఏర్పాటు చేయాలని హరిపూరం గ్రామస్థులు సంబందిత అధికారులను కోరారు. ఈ సందర్బంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ... ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ పంచాయితి పరిధిలోని శుక్రవారంపేట్‌కు 2 టీఎంసీల రిజర్వాయర్ నుండి అడవి శ్రీరాంపూర్ వరకు కెనాల్ వేళ్తుతోందని అయితే హరిపూరం చెరువు వద్ద రైతులు గ్రామస్థులు వేళ్లడానికి దారిలేక తీవ్ర ఇబ్బందులను ఎదర్కోంటున్నారని పలువురు గ్రామస్థులు అధికారులతో ఆవేధన వ్యక్తం చేసారు. ఎన్ని సార్లు దిని గురించి పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పలువురు రైతులు తమ వ్యవసాయ భూముల్లోకి వేళ్లాలంటే కెనాల్ దిగి వేళ్లాల్సి వస్తుందని, ఒక్క వేళ కెనాల్‌లో నీరు ఉంటే ఏలా వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు రాజయ్య, రాజేందర్, తిరుపతి, మధుకర్, తిరుపతి, రవి, రాజేందర్, సుధాకర్, శ్రీను, సతీష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

మందక్రిష్ణను వెంటనే విడుదల చేయాలి



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

దండేపల్లి, జన వరి 3, (మనం న్యూస్) ః ఎస్సీల వర్గీకరణ కోసం 48 గంటల శాంతియు త ఉపవాస దీక్ష చే స్తున్నా ఎంఆర్‌పిఎ స్ రాష్ట్ర అధ్యక్షులు మందక్రిష్ణ మాదిగ ను ఖండిస్తూ వెంట నే విడుదల చేయాలని దండేపల్లి మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు తాహసీల్దార్ దత్తుప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సం దర్భంగా ఎస్సీల ఎ,బి,సి,డి వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్ట చట్టబద్ధత కల్పించాలని, శాంతియుత దీక్ష చేస్తున్నా మందక్రిష్ణ మాదిగను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని, వెంటనే విడుదల చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోని వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ి ఎఎస్ మండల నాయకులు సత్తయ్య, గంగన్న, రమేష్, వెంకటేష్, లింగయ్య, సత్తయ్య, బాపు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉన్నత స్థానాలు అధిరోహిస్తాం

–జగిత్యాల జిల్లా కలెక్టర్ శరత్

జగిత్యాల, జనవరి 03 (మనం న్యూస్)ః చదువుతోనే ఉన్నత స్థానాలు అధిరోహించగల్గుతామని జగిత్యాల జిల్లా కలెక్టర్ డా।। ఎ.శరత్ అన్నారు.బుధవారం కలెక్టర్ సారంగాపూర్ మండల కేంద్రంలోని కస్తూరి బాగాంధీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు.ఈసందర్భంగా విద్యార్థినిలకు ఆరోగ్య శుభ్రత కిట్లు పంపిణీచేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 14 కెజిబివి పాఠశాలలో సుమారు 2200 మంది బాలికలు విద్యనభ్యసించుచున్నట్లు తెలిపారు.విద్యార్థినులకు గతంలో రూ. 100 చోప్పున కాస్మొటిక్స్ చార్జిలు కింద చెల్లించుట జరిగేదని, ఇప్పుడు రూ. 100 స్థానంలో ఆరోగ్య శుభ్రత కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి ఆరోగ్య శుభ్రత కిట్లలో స్నానపు సబ్బులు, బట్టల సబ్బులు, షాంపు, కొబ్బరి నూనె, పౌడర్, టూత్‌పేస్టు, బ్రష్, టంగ్ క్లీనర్, దువ్వెన, బొట్టు బిళ్ళలు, రిబ్బన్లు, హెయిర్ బాండ్‌లు, బోమ నివారణ బిళ్ళలు, హ్యాండ్ వాష్ తదితరాలు వుంటాయన్నారు. బాలికలకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు, మంచిగా చదువు కొని వృద్ధిలోకి రావాలన్నారు.ఈకార్యక్రమంలో జేసీ బి.రాజేశం,ఎంపీపీ శారద, జడ్పీటీసీ భుక్య సరళ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణలో అన్ని వర్గాల

ప్రజలకు న్యాయం జరుగుతుంది

– టీఆర్ఎస్ నాయకులు పీటీ స్వామి

గోదావరిఖని,జనవరి 03, మనంన్యూస్ ః తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు, టీఆర్ఎస్ నాయకులకు న్యాయం జరుగుతుందని టీఆర్ఎస్ నాయకులు పీటీ స్వామి, చల్లగురుగుల మోగిళి అన్నారు. గురువారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో పాల్గోన్న ప్రతి కర్యకర్తకు, ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్రంలో న్యాయం జరుగుతుందని వారిని ఆదిష్టానం గుర్తించలేదని ఆత్మస్థైర్యం కోల్పోవద్దని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో తగిన న్యాయం ఇవ్వలేదని ఆత్మహత్యయాత్నానికి ప్రయత్నాలు చేయవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు కేసిఆర్ నాయకత్వంలో చూరుగ్గా పాల్గోని బంగారు తెలంగాణకు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ ఆర్టీసి చైర్మన్ సోమారపు సత్యానారయణ కొంత మంది నాయకులకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తున్నారని ఉద్యమకారులు, కర్యకర్తలు నిరాశ చెందవద్దని ఉద్యమకారులకు తగిన గుర్తింపు వస్తుందని పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేఖరుల సమావేశంలో నాయకులు గుంపుల ఓదెలు, రత్నకర్, బిక్కినేని నర్సింగరావు, రాజిరెడ్డి, రంజిత్‌గౌడ్, శ్రీనివాస్, సలేందర్‌రెడ్డి, పాపయ్య, తదితరులు పాల్గోన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

నిబంధనలకు విరుద్ధంగా ''చీట్'' ఫండ్స్

- **పుట్టగొడుగుల్లా పుటుకొస్తున్న చిట్‌ఫండ్స్**
- **షురిటీల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్న వైనం**
- **ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న యజమానులు**
- **అమ్యామ్యాలతో సరిపెట్టుకుంటున్న అధికారులు**

హుజూరాబాద్, మనంన్యూస్ ః మోసపోయేవాళ్ళు ఉన్నంత కాలం మోసం చేసే వారు ఉంటారు. డబ్బు సంపాదన ధ్యేయంగా పని చేస్తున్న కొందరు ఎంతటి వారినైనా ఇట్టే మోసం చేస్తున్నారు. లక్కి డ్రాలు, వారం చిట్టిల కాలం చెల్లిపోయి చిట్‌ఫండ్స్ పేరిట చీట్ చేసే వారి కాలం వచ్చేసింది. వారం చిట్టిల కాలం ముగిసిన తర్వాత ఉవ్వేత్తున ఎగిసిన ఫైనాన్స్, గిరి గిరి దందాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో కొత్త పంథాలో ప్రజలను మోసం చేసేందుకు ''చీట్'' ఫండ్స్‌ను నెలకొల్పి తమదైన శైలిలో మోసాలకు తెరలేపుతున్నారు. హుజూరాబాద్ ప్రాంతంలో చిట్‌ఫండ్స్ పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. కేవలం హుజూరాబాద్ పట్టణంలోనే సుమారు 10కి పైగా చిట్‌ఫండ్స్ ఉన్నాయంటే వారి వ్యాపారం ఏ స్థాయిలో నడుస్తుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఒక్కో చిట్ ఫండ్ సంవత్సర కాలంలో రూ. కోట్లలో డబ్బు సంపాదిస్తున్నారు. పూర్తిగా నిబంధనలు విరుద్దంగా నడుస్తున్న ఈ చిట్‌ఫండ్స్ యాజమానుల వద్ద అమ్యా మ్యాలు తీసుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.

మంచిర్యాలలో గుట్టుగా వ్యభిచారం

దిన చర్యగా పట్టుబడుతున్న విటులు


సెల్‌ఫోన్‌లో కీలకం వ్యభిచార సమాచారం

లాడ్జీలు, బస్టాండ్, రైల్వే స్టేషన్‌లు అడ్డాలు

చోద్యం చూస్తున్న పోలీసులు

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 3, (మనం న్యూస్) ః మంచిర్యాల జిల్లాలో వ్యవభిచారం గుట్టుగా సాగుతుంది. గడిచిన పది రోజుల వ్యవధిలోనే పది మందికి పైగా వ్యభిచారం చేస్తూ పట్టుబడ్డారంటే అర్థం అవుతుంది. ప్రధానంగా రైల్వేస్టేషన్లు, లాడ్జిలు, బస్టాండ్‌లు అడ్డాగా చేసుకోని కొందరు మహిళలు వ్యభిచారులను రప్పిస్తూ సెల్‌ఫోన్‌లలో మాట్లాడుతూ వ్యభిచారాన్ని చేపడుతున్నారు. ప్రధానంగా మందమర్రి, రామకృష్ణాపూర్, శ్రీరాపంపూర్, సీసీసీ తోపాటు జిల్లా కేంద్రానికి కొందరు మహిళలు ముఠాగా ఏర్పడి ఉదయం భాగ్యనగర్‌తో పాటు, హైదరాబాద్ నుండి వచ్చే మహిళలను రప్పించి ఈ తతంగానికి పాల్పడుతున్నారు. కొందరు విటులతోపాటు, సంపాదకులతో సంబాషించి 3 వేల నుండి 5 వేల రూపాయాలు తీసుకోని వ్యభిచారాన్ని చేపడుతున్నారు. ప్రధానంగా నివాస గృహాలను అడ్డగా చేసుకోని వ్యవహారాని పాల్పడుతున్నారు. గతంలో సీసీసీ ప్రాంతంలో నివాసా గృహాల్లో ఇద్దరు మహిళలతో పాటు ఇద్దరు విటులు దొరకగా, జిల్లా కేంద్రంలోని హమాలీ వాడలో ముగ్గురు మహిళలతో పాటు ఒక విటున్ని అరెస్టు చేసిన రెండురోజుల వ్యవధిలోని మజీద్ వాడలో వ్యభిచారం చేసున్నా ఇద్దరు మహిళలతో పాటు, ఇద్దరు విటులను పోలీసులు అరెస్టు చేసిన సంఘటనలుబట్టి చూస్తే అర్థం అవుతుంది. రోజు రోజుకు వ్యభిచారాలకు కేంద్రబిం దువుగా జిల్లా కేంద్రం మారిందని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాకు చెందిన డిస్టిక్ పోలీసు కమీషనర్‌తోపాట, ఎసిపి లాంటి అధికారులు ఉన్నప్పటికి పోలీసులు తనీఖీలు చేయడం విఫలమవుతున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదీ ఏమైనప్పటికి గుట్టుగా సాగుతున్న వ్యభిచారానికి అడ్డు కట్ట వేయాల్సిన భాద్యత ఏంతైనా ఉంది.

రోడ్డున పడుతున్న కార్మిక కుటుంబాలు



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని,జనవరి 03, మనంన్యూస్ ః కార్మికులకు సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో కార్మికులు వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని హెచ్‌ఎంఎస్ నాయకులు రియాజ్ అహ్మద్, యాదగిరి సత్తయ్యలు అన్నారు. ఈ సందర్భంగా బుదవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో 756మంది కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని సింగరేని సిఎండి కార్యలయం అవీనీతి అక్రమాలకు అడ్డగా మారిందని విమర్శించారు. అంతే కాకుండా కొంత మంది అధికారులు కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని ఆకరణంగా బదిలీలు చేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యలను యాజమన్యం మానుకోకపోతే అన్ని ఏరియాలలోని జీయం కార్యలయల ముందు హెచ్‌ఎంఎస్ ఆధ్వర్యంలో దర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చారించారు. ఈ సమావేశంలో నాయకులు తాటి రాజయ్య,

పాత మంచిర్యాలలో

గడప, గడపకు పీఎస్ఆర్



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

మంచిర్యాల, జనవరి 3, (మనం న్యూస్) : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 26వ వార్డులోబుధవారం మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు సతీమణి కొక్కిరాల సురేఖ పాత మంచిర్యాలలో గడప గడపకు పిఎస్ఆర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులోని ప్రజలు తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, పరిసరాల పరిశుభ్రతపై మున్సిపాలిటి సిబ్బంది తగు రితిన స్పందించడం లేదని ఫిర్యాదు చేశారు. అదే విధంగా తాము 20 ఏండ్ల నుండి అద్దె ఉంటామని, ఇంత వరకు ఏ పార్టీ తమకు ప్లాట్లు కేటాయించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఏండ్లు గడిచినా తమ సమస్యలు ఏ నాయకులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సమస్యలను తీర్చడం జరుగుతుందన్నారు. పాత మంచిర్యాల రాజకీయాలకు పెట్టింది పేరు అని, సమస్యలు తీర్చడంలో నాయకులు అశ్రద్ధ చూపుతున్నారని అన్నారు. ఇక్కడ ఉన్న నాయకులే ఎమ్మెల్యే స్థాయిలో అధికారంలో ఉన్నప్పటికి స్వంత ఊరిలోనే సమస్యలు పరిష్కరించకుంటే మరెక్కడ పరిష్కారిస్తారో అని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గాండ్ల సత్తమ్మ, పిసిసి నాయకులు ఎ.రవికుమార్, తాజ్, షకీల్, రమేష్, పెంట రజిత-రమేష్, ఇజ్జగిరి శంకర్, మోహన్‌రెడ్డి, గడ్డం అశోక్, రౌతు రజిత, ఉషారాణి, పల్లవి, సతీష్, నల్ల రమేష్, హేమలత, శ్రీదేవి, సృతి, సరిత, యశోద, తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ పక్కా భవన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి



మాట్లాడుతున్న దృశ్యం

నీరటి రాంప్రసాద్ రాష్ట్రకార్యదర్శి ఎన్టీఎస్ఎఫ్

జన్నారం మండల కేంద్రంలో 2008 సంవత్సరంలో ప్రభుత్వం ఐటిఐ కళాశాల మంజూరు చేసినప్పటికి ఇప్పటి వరకు పక్కా భవన నిర్మాణం చేపట్టక పోవడంపై నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల తాహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎన్టీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నీరటి రాంప్రసాద్ మాట్లాడుతూ మండల కేంద్రంలో 2008 సంవత్సరంలో ఏర్పాటు చేసినా ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు ఇప్పటి పక్కా భవన నిర్మాణం చేపట్టకపోవడం చాలాదారుణమని, కళాశాల ఏర్పాటు అయినప్పటికి నుండి అద్దె భవనాల్లో చాలి, చాలని తరగతి గదుల్లో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, కళాశాల పక్కా భవన విషయంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని, దీని వల్ల విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, వెంటనే పక్కా భవనం నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకర్గ ఇంచార్జీ మేడ వినయ్, మండల అధ్యక్షులు నీరటి రాకేష్, విద్యార్థులు సతీష్, రాంగోపాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఒకటవ టౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన సీఐ మహేందర్

గోదావరిఖని,జనవరి 03, మనంన్యూస్ : ఇటివలే పోలీస్ శాఖలో ఎస్.ఐలకు సిఐలుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా అందులో సిఐగా పదోన్నతి పొందిన ఎ.కె మహేందర్ ఒకటవ పట్టణ రెండవ సిఐగా బుదవారం బాధ్యతలు స్వీకరించారు.

ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లోనే ఎస్.గా విధులు నిర్వహించిన ఎ.కె మహేందర్ ఆదే పోలీస్ స్టేషన్‌లో సిఐగా బాధ్యలను స్వీకరించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతలను కాపాడటంలో కృషి చేస్తానని, ప్రజల సమస్యలను పరిష్కారిస్తానని తెలిపారు.



బాధ్యతలు స్వీకరించిన సీఐ మహేందర్

అఖిల పక్షాన్ని ఢీల్లీకి తీసుకెళ్లాలి



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

జన్నారం, జనవరి 3, (మనం న్యూస్) : ఎస్సీ వరీ్గకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అఖిల పక్షాన్ని ఢిల్లికి తీసుకవెళ్ళాలని ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో బుధవారం తాహసీల్దార్ కార్యాలంలో ఆర్ఐ మోహ న్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఎస్సీ వరీకరణ కోసం ఇక నుండి శాంతియుత ఉద్యమాన్ని చేపడతామని ఎంఆర్‌పిఎస్ డివిజన్ ఇంచార్జీ రాజారం మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకు లు సత్యం, రవి, గంగాధర్, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల ట్రాఫిక్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన సతీష్

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 3, (మనం న్యూస్) : మంచిర్యాల జిల్లా కేంద్రంలో గత కొన్ని రోజులుగా స్పెషల్ బ్రాంచి ఎస్సైగా విధులు నిర్వహించిన గడిగొప్పుల సతీష్ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదోన్నతుల్లో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ సిఐగా పదోన్నతి పొందిన విషయం విధితమే. కాగా బుధవారం రోజున సతీష్ సిఐగా భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతి పొందడం పట్ల చాలా ఆనందంగా ఉందని అన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి తనవంతు కృషి చేస్తానని, వాహనచోదకులు సరైన ధృవపత్రాలు తప్పని సరిగా కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని అన్నారు.

గూడెం హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

దండేపల్లి, జనవరి 3, (మనం న్యూస్) : దండేపల్లి మండలంలోని రెండవ అన్నవరంగా పిలువబడుతున్న గూడెం సత్యానారాయణ స్వామి ఆలయంలో బుధవారం హుండీ లెక్కింపు జరిగినట్లు ఆలయ ఈవో టి.సత్యానారాయణ తెలిపారు. పుష్య పౌర్ణమి సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలు 1,32,016 రూపాయాలని, రశీదుల ద్వారా 1,13,859 రూపాయాలు, మొత్తం 2,45,875 రూపాయాలు వచ్చినట్లు ఈ లెక్కింపు నిర్మల్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రంగు రవికిషన్, ఆలయ చైర్మన్ గోవర్ధన వెంకటస్వామి సమక్షంలో జరిగినట్లు పేర్కొన్నారు.

దినఫలం (జనవరి 4)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

విందులు, వినోదాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఉద్యోగంలో జీతభత్యాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు మీద పడతాయి. ప్రమోషన్ ఊరిస్తుంది. కోర్టు కేసు వాయిదా పడుతుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

కొన్ని ముఖ్యమైన పనులు నెమ్మది మీద పూర్తవుతాయి. దూర ప్రాంతాల్లో ఉన్న సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో బదిలీకి అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు కానీ ఖర్చులు పెరుగుతాయి. బంధువులు ముఖం చాటేస్తారు. ఆరోగ్యం జాగ్రత్త. వహించాలి. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఆదాయం తగ్గే సూచనలున్నాయి. స్థాన చలనానికి అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమలకు మాత్రం ఇది సమయం కాదు. జీవిత భాగస్వామి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. ఉద్యోగంలో పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కోర్టు కేసులు మీకు అనుకూలంగా పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో వాదోపవాదాలకు దిగకండి. ప్రేమ వ్యవహారాలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

స్నేహితులు మిమ్మల్ని పొగిడి పని చేయించుకుంటారు. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆర్థికంగా సమయం అనుకూలంగానే ఉంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. ఇల్లు కొనాలనుకుంటారు.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

బంధువుల రాకపోకలు ఎక్కువవుతాయి. శుభకార్యాల్లో పాల్గొంటారు. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం పెరిగే సూచనలున్నాయి. ఉద్యోగంలో మార్పునకు ప్రయత్నం చేస్తారు. సమీప బంధువుల మాటలు మిమ్మల్ని బాధిస్తాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఖర్చులు తగ్గించుకుని పొదుపు చేయడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగం మారడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ఖర్చులు పెరుగుతాయి. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి. దూర ప్రయాణాలకు సిద్ధమవుతారు. ప్రేమలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారులకు బాగుంది.

అన్ని వర్గాల అభ్యున్నతే కేసీఆర్ లక్ష్యం

ప్రభుత్వ విప్ నల్లాల ఓదేలు



మాట్లాడుతున్న ప్రభుత్వవిప్

మందమర్రి, జనవరి 3, (మనం న్యూస్) : అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం ముందుకు పోతుందని చెన్నూర్ నియోజకర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ నల్లాల ఓదేలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక రామన్ కాలనీ ఏరియాలో గల రాజన్నల సంఘం ఆధ్వర్యంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ నల్లాల ఓదేలు రాజన్న సంఘం నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు టిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విప్ నల్లాల ఓదేలు మాట్లాడుతూ రాజన్న సంఘ భవన నిర్మాణం కోసం తన వంతు సహాయాన్ని అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అన్ని వర్గాల అభివృద్ధి కొసం కృషి చేస్తున్నారని, బంగారు తెలంగాణే సాధనే ముఖ్య లక్ష్యంగా ముందుకు పోతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మూడున్నర సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కేసీఆర్ ఎనలేని కృషి చేస్తుందని, దానిని జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు కేసీఆర్‌పై బురదజల్లె విధంగా ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. రైతుల సంక్షేమం కోసం 24 గంటల కరెంటుతో పాటు, సిబ్బందికి ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌కె దక్కుతుందని, యాదవుల సంక్షేమం కోసం గతమెన్నడు లేని విధంగా ప్రత్యేక బడ్జెట్ ప్రవేశ పెట్టి, ఆర్థిక రాజకీయంగా ఎదిగే విధంగా రాష్ట్ర రాజధానిలో 10 ఎకరాల స్థలంలో, 10 కోట్ల రూపాయల వ్యయంతో గొల్లకుర్మ యాదవ సంఘం భవన శంకుస్థాపనకు కృషి చేసిన ఘనత కేసీఆర్‌కె దక్కుతుందని, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు తలెత్తుకునే విధంగా రుణ సదుపాయాల్లో 80 శాతం రుణ సబ్సిడిని కల్పించిన ఘనత కేసీఆర్‌కె దక్కుతుందని ఆయన అన్నారు. రాబోయే 2019లో టిఆర్ఎస్ విజయకేతనం ఎగురవేస్తుందని, మరో 30 సంవత్సరాలు తెలంగాణ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్‌లో వచ్చే ప్రతి కార్యకర్తకు ప్రత్యేక స్థానాన్ని కల్పిస్తామని, అన్ని కుల సంఘాలకు, కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారని, దానిని గ్రహించినా ప్రజలు టిఆర్ఎస్ పార్టీని ఆదరించి అధిక సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీలో చేరిన రాజన్నల సంఘం నాయకులకు టిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ప్రభుత్వ విప్ నల్లాల ఓదేలును రాజన్నల సంఘం నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మంచిర్యాల నియోజకవర్గ ఇంచార్జీ అరిగెల నాగేశ్వర్‌రావు, యాదవ సంఘం జిల్లా నాయకులు మల్వాల సమ్మయ్య, టిఆర్ఎస్ నాయకులు జె.రవీందర్, మేడిపల్లి సంపత్, ఎస్.ప్రభాకర్, వైద్యం ప్రసాద్, పైడిమల్ల నర్సింగ్, కొంగల తిరుపతి రెడ్డి, అబ్బాస్, ఇసాక్, అబ్బాస్, కె.రాజు, రాజన్నల సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పూలే త్యాగ ఫలాలే నేటి అన్ని వర్గాల అభివృద్ధి



పూలే జయంతి వేడుకల్లో అధికారులు, విద్యార్థిసంఘాల నాయకులు

జగిత్యాల టౌన్, జనవరి 03 (మనం న్యూస్): సావిత్రిబాయి పూలే త్యాగ ఫలితాలే నేటి అన్ని వర్గాల అభివృద్ధి అని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల నాగరాజు అన్నారు.జగిత్యాల పట్టణంలో బుధవారం బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే 187వ జయంతి వేడుకలను కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం నాగరాజు మాట్లాడుతూ 170 సంవత్సరాల క్రితమే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే విద్య ఒక్కటే పరిష్కారమని తలచి ఆ రోజుల్లోనే తన స్వంత ఖర్చుతో విద్యాలయాలు నెలకొల్పి అనగారిన వర్గాలకు విద్యాజ్యోతులు పంచారన్నారు.నేటి ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వయోజన విద్య, నిరంతర విద్య పథకాలు ఆరోజుల్లోనే సావిత్రిబాయి అమలు చేశారన్నారు.అగ్రకుల వైశమ్యాలను ఎదుర్కొని స్త్రీలు, అందులో అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు విద్యావంతులు కావడంతోనే కుటుంబ వికాసం, తద్వారా జాతి అభ్యున్నతికి సోపానాలన్న విషయాలను ఆరోజుల్లోనే గ్రహించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు.నేటి సమాజంలో స్త్రీలు అన్ని రంగాలలో పురుషులతో పమానంగా పోటీ పడుతు, అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు.ఈకార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల గంగాధర్, జిల్లా ఉద్యోగుల సంఘం కన్వీనర్ వెంకటేష్, జిల్లా మున్నూరు కాపు నాయకులు వొద్నాల రాజశేఖర్, వీర శైవ సమాజం నాయకులు కంది కైలాసం, కౌన్సిలర్ గాజుల రాజేశం, విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో...

బెల్లంపల్లిలో బుధవారం సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను జూనియర్ కళాశాల, కస్తూర్బా పాఠశాలలో అధికారులు, విద్యార్థి సంఘాల నాయకులు సావిత్రిబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సావిత్రిబాయి ఉపాధ్యాయురాలుగా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎవో కిషన్, ఎంపీడీవో వెంకటేష్, ఎవో రజిత, ప్రత్యేకాధికారి లలిత, ఉపాధ్యాయులు చక్రవర్తి, రమాదేవి, బిసి సంఘం మహిళా జిల్లా అధ్యక్షులు సువర్ణ, వైస్ ప్రిన్సిపాల్ సోమయ్య, విద్యార్థి సంఘాల నాయకులు ఆదర్శ్, సాగర్, ప్రశాంత్, చారి, వర్మ పాల్గొన్నారు.

ఇంటింటా మరుగుదొడ్లు నిర్మించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సునితారాణి

బెల్లంపల్లి టౌన్, జనవరి 3, (మనం న్యూస్) : ఇంటింటా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ పసుల సునితారాణి కోరారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపాలిటీల్లో మరుగుదొడ్ల నిర్మాణం కోసం 1000 కోట్ల రూపాయలు కేటాయించిందని అన్నారు. మరుగుదొడ్డి నిర్మించుకున్న వారికి రూ. 12 వేలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. పట్టణంలో మహిళల మరుగుదొడ్ల కోసం ప్రభుత్వం రూ.5లక్షలు మంజూరు చేయనుందని ఆమె పేర్కొన్నారు. త్వరలో నిర్మాణం పనులు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో మల్లారెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

కాల్వశ్రీరాంపూర్,మనం న్యూస్: మొదటి భారతీయ మహిళ అక్షరాస్తురాలు సావిత్రిబాయి పూలే 187వ జన్మదిన వేడుకలను బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆసందర్బంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద అమే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో పాల్గోన్న ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామగల్ల సురేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి స్త్రీలకు నిర్బంద విద్య సమాయంలో ఎన్నో అటుపోట్లను ఎదుర్కోని,మానువాదులు,బ్రహ్మణులు అమేపై పేండ నీరు చల్లి అవహేళన చేసి అనుమానాలకు గురిచేసిన భర్త జ్యోతిరావుపూలే అండతో విద్యను అభ్యసించిందన్నారు.మొదటి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలిగా,రచయిత్రికి సేవలందించి భారతీయ స్త్రీలోకానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.ఈకార్యక్రమంలో ఎస్ఏఫ్ఐమండలఅధ్యక్షుడు సిరికోండ,నాయకులు సురేష్,రాజు,కుమార్,శీరిష్ ,జ్యోతి,అనూష తదితరులు పాల్గోన్నారు.



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృష్యం

మంద కృష్ణ మాదిగను విడుదల చేయాలని తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

జగిత్యాల, జనవరి 03 (మనం న్యూస్): మాదిగ ఉపకులాల(ఎస్సీ) వర్గీకరణ కోరుతూ శాంతియుతంగా తమ నిరసన తెలుపుతున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను అరెస్టుచేయడం సరికాదని భేషరతుగా ఆయనను వెంటనే విడుదల చేయాలని కోరుతూ బుధవారం జగిత్యాల తహసీల్దార్‌కు జగిత్యాల ఎమ్మార్పియస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం వెంటనే అఖిలపక్షాలను డిల్లీకి తీసుకువెళ్ళాలని, లేని పక్షంలో కలెక్టరేట్‌ల ముట్టడి కార్యక్రమం చేప డతామన్నారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పియస్ జగిత్యాల జిల్లా ఇంచార్జి మ్యాక లక్ష్మణ్, నియోజకవర్గ ఇంచార్జి పడిగెల చంద్రయ్య మాదిగ, జగిత్యాల మండల అధ్యక్షులు దూమాల గంగారాం, జగిత్యా పట్టణ ఇంచార్జి దూమాల రాజ్‌కుమార్ మాదిగ, బాలె శంకర్, నక్క సతీష్, రాయికల్ మండల అధ్యక్షులు మోర్తాడ్ సాయి, బాపురపు గంగారాం, రమేష్, సీనియర్ నాయకులు ధర రమేస్, మెడపట్ల రమేష్, విజయ్, ఎడ్ల సాగర్, బాలె లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతి మిస్సింగ్- కేసు నమోదు

చిగురుమామిడి, జనవరి, 2 (మనం న్యూస్) : మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన తాళ్లపల్లి మానస (19) అనే యువతి అదృశ్యమైనట్లు తండ్రి తాళ్లపల్లి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు మంగళవారం చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు ఎస్ఐ తనుగుల సత్యనారాయణ తెలిపారు. సుందరిగిరి గ్రామానికి చెందిన తాళ్లపల్లి శ్రీనివాస్ వృత్తిరీత్యా చిగురువమామిడి మండల కేంద్రంలో నివసిస్తున్నాడు. గత ఏడాది డిసెంబర్ 15న సుందరగిరికి చెందిన గైని శ్రీకాంత్ అనే యువకుడు ఉద్యోగం ఇప్పిస్తానని హైదరాబాద్‌కు రమ్మని చెప్పగా వెళ్లి తిరిగి వచ్చినట్లు గైని శ్రీనివాస్ ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా డిసెంబర్ 23న తిరిగి మానస తల్లి వద్ద వెయ్యి రూపాయలు తీసుకుని హైదరాబాద్‌కు వెళ్తున్నట్లు చెప్పిందన్నారు. అక్కడకు వెళ్లిన తరువాత రెండు రోజులు ఫోన్‌లో మాట్లాడిన మానస ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుందని అక్కడా ఇక్కడా వెతికినా జాడ తెలియకపోవడంతో ఫిర్యాదు చేస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. గైని శ్రీకాంత్‌పై అనుమానం ఉందని పేర్కొంటూ, మానస వేసుకున్న దుస్తుల్లో గోధుమ రంగు టాప్, లెగ్గిన్ వేసుకుందని, ముఖంపై పుట్టుమచ్చతోఎరుపు రంగు కలిగిన తమ కూతురు ఆచూకి తెలిసిన వారు 7993047515 సెల్ నెంబర్‌కు తెలపాలని శ్రీనివాస్ కోరారు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.



తాళ్లపల్లి మానస (ఫైల్ ఫోటో)

పద్మశాలి యూత్ తరపున ఎస్సైకి శుభాకాంక్షలు



గన్నేరువరం జనవరి03 మనం న్యూస్: గన్నేరువరం మండల కేంద్రంలోని పద్మశాలి మార్కండేయ యువజన సంఘం సభ్యులందరు కలసి మండలానికి నూతనంగా ఎస్ఐగా విచ్చేసిన బి.వంశీకృష్ణ గారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పద్మశాలీలకు ప్రతీకగా నిలిచిన చేనేత వస్త్రాలను ఎస్ఐ గారికి మరియు పోలీసు సిబ్బంది అందరికి అందజేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మార్కండేయ యువజన సంఘం అధ్యక్షుడు తేల్ల సంతోష్,ప్రధాన కార్యదర్శి బూర తిరుపతి,మాజీ అధ్యక్షులు బూర శ్రీనివాస్,బూరవెంకటేశ్వర్,బూర రామకృష్ణ,సభ్యులు వెంకటేష్,కమలాకర్ ,రాములు ,మహేందర్,మహేష్,సంతోష్,రఘువరన్,నరేష్,సాయికృష్ణ,ప్రదీప్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు

ఓదెల,మనం న్యూస్: ఓదెల మండలంలోని కొలనూర్ ఎస్సి కాలని ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో జిల్లా అంబేద్కర్ సంఘం నాయకుడు పల్లే కనుకయ్య మాట్లాడుతూ భారతదేశంలో మొదటి మహిళా అక్షరాష్యురాలు,మొదటి ఉపాధ్యాయురాలు,సంఘ సంస్కరని సమాజంలో కులతత్వం పురుష అధిపత్య ధోరణిలు కలిగిన నాటి సమాజంలో పీడిత ప్రజలకు స్త్రీ విద్య అబివృద్ధికి కృషి చేసిన తొలి మహిళ ఉద్యమకారిణి,స్త్రీ విముక్తి కోసం అహర్నిషులు శ్రమించి గొప్ప రచయిత్రి అని కొనియాడారు.యుక్త వయస్సులోనే తన సౌక్యాలను వదులుకొని శూద్రులకు,దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప మానవియురాలు అని అన్నారు.ఈసందర్బంగా జాతీయ దినొత్సవం కావడం ఆపాఠశాల ప్రధానొపాధ్యయురాలు తిరుమలను సన్మానించారు.పిల్లలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో పూసాల చంద్రమోహన్‌రెడ్డి,దొడ్డే స్వామి,మద్దెల నర్స య్య ,ఐలయ్య,మధు,రవి,సదయ్య,పాఠశాల సిబ్బంది, పాల్గోన్నారు.



కాసర్ల శ్యాంకు అలిశెట్టి స్మారక పురస్కారం

జగిత్యాల టౌన్, జనవరి 03 (మనం న్యూస్): అలిశెట్టి ప్రభా కర్ జయంతి, వర్ధంతిని పురస్కరించుకు ని ఈనెల 12న అలిశెట్టి ప్రభాకర్ స్మారక పురస్కారాన్ని కాస ర్ల శ్యాంకు అంద జేస్తున్న ట్లు కళాశ్రీ ఆర్ట్స్ థీయేటర్ వ్యవస్థాపకుడు గుండేటి రాజు, కార్యక్రమ కమిటీ అధ్యక్షులు రేగొండ నరేష్ లు ఒక ప్రకటనలో సంయుక్తంగా తెలిపారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్‌లో సాయంత్రం 6 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి ప్రముఖ సినీ హాస్య నటులు రఘు (జబర్దస్త్ ఫేం), ప్రముఖ మిమిక్రి కళాకారులు శ్రీనివాస్, సినీ దర్శకుడు ప్రవీణ్ చంద్ర, నిర్మాత రమేష్ రాజా, నృత్య దర్శకుడు మిలీనియం శ్రీనివాస్ పాల్గొని జగిత్యాల ఘలక్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.వివిధ రంగాలలో సేవలందించిన తెలంగాణ కీర్తి పురస్కారాలు, స్వర్గీయ మోర కళావతి స్మారకార్థం ప్రధానం చేస్తామని వివరించారు.ఈకార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మెన్ గొడిశెల రాజేశం గౌడ్‌కు సత్కారం ఉంటుందని తెలిపారు.



పురస్కారం అందుకోనున్న కాసర్ల శ్యాం

చదువుల తల్లికి ఘన నివాళి...




కోనరావుపేటలో సావిత్రి బాయిపూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వైనం

కోనరావుపేట, జనవరి 3 (మనం న్యూస్) : చదువుల తల్లికి ప్రతి ఒక్కరు ఘనంగా నివాళి చేయాలనీ సీఐటీయూ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ప్రజా సంఘాల సమాఖ్య కమిటీ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయతి ఉత్సవాలను నిర్వహించారు. జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. దేశంలోనే మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా సేవలందించి, ఎంతో మందికి అక్షర జ్ఞానం నేర్పించారనీ గుర్తు చేశారు. ఆనంతరం నాయకులు నాగరాజు, విమల, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

బావి ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

జగిత్యాల/సారంగాపూర్, జనవరి 03 (మనం న్యూస్): బావి ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన సారంగాపూర్ మండలంలోని రంగపేట గ్రామంలో బుధవారం మద్యాహ్నం చోటు చేసుకుంది. వివరాల్లో కెళితే రంగపేట గ్రామానికి చెందిన దాసండ్ల దాసు, సలాంద్రి కొమురయ్యలు వ్యవసాయ భావిలో పూడిక మట్టిని తీస్తున్నారు.ఈ క్రమంలో బావి పై మట్టి కూలడంతో బావిలో పనిచేస్తున్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని హుటా హుటిన జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రి వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్య చికిత్సలకై కరీంనగర్ ఆసుపత్రికి తరలించినట్లు రంగపేట సర్పంచ్ మద్దెల ఆనంద్ రాజ్ తెలిపారు.

తీవ్రంగా గాయపడిన కొమురయ్య ,దాసు

జిల్లాలో ఘనంగా సావిత్రిబాయి

187 జయంతి వేడుకలు



సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 3, (మనం న్యూస్) : సావిత్రిబాయి జయంతి వేడుకలను పురస్కరించుకోని జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో సావిత్రిబాయి 187 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మంచిర్యాలలోని బిసి యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ స్టడీ సెంటర్‌లో మేడిలైఫ్ హాస్పిటల్ డైరెక్టర్ కొటం కుమారస్వామి ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి భారత దేశ మహిళ అభ్యున్నతి కోసం, మహిళల పట్ల తీవ్ర వివక్ష ఉన్న రోజుల్లోనే పాటుపడిన గోప్ప వ్యక్తి అని అన్నారు. సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోని నేటి విద్యార్థులు, మహిళలు ముందుకు వెళ్ళాలని ఆకాంక్షించారు. బిసియువజన సంఘం జిల్లా అధ్యక్షులు రాంశెట్టి నరేందర్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహిళ విద్య కోసం అంటరాని తనం, సతీసహగమనానికి, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గోప్ప మహిళ సావిత్రిబాయి అని కోనియాడారు. పూల దంపతుల విగ్రహాలను బెల్లంపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసి, పూలే చౌరస్తా పేరు పెట్టాలని, గతంలో అనేక సార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతి ప్రతం అందజేయడం జరిగిందని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు పూలే చిత్ర పటానికి పూలమాల వేసినివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారత దేశం మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు, సంగ సంగస్కర్త, రచయిత్రి మహత్మ జ్యోతిరావు పూలే సతీమణి శ్రీమతి సావిత్రిబాయి పూలే అని, మహిళ అభున్నతికి ఎంతో కృషి చేశారని అన్నారు.

జైపూర్‌లోని నర్వా గ్రామంలో....

జైపూర్ మండలంలోని నర్వా గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో సావిత్రి బాయి పూలే 187 జయంతి వేడుకలు నేతకాని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు టి.నాగరాజు మాట్లాడుతూ దేశంలోని మొట్టమొదటి మహిళ అభ్యుదయరాలు, మహిళ ఉపాధ్యాయరాలు అన్నారు. 19వ శతాబ్ధంలో కుల నిర్మూలన, అంటరాని తనం, లింగ వివక్షత, మహిళల అభివృద్ధి, మహిళా సాధికారత కొరకు ఆమె జీవితం మొత్తం చేశారని అన్నారు. ఆమె ఇచ్చిన స్పూర్తితోనే నేటి ప్రభుత్వాలు కూడా మహిళలకు రిజర్వేషన్లు, అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పిస్తున్నాయని అన్నారు. అనంతరం పాఠశాలలో పెన్నులు, నోట్ పుస్తకాలు, చాక్లెట్‌లు పంపీణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎం.చిన్నరాములు, నేతకాని సంఘం సభ్యులు, రవి, అశోక్, రాధక్రిష్ణ తదితరులు పాల్గోన్నారు.

మందమర్రిలో

మందమర్రి మండలంలని పొన్నారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సావిత్రాబాయి 187వ జయంతి వేడుకలను



జైపూర్‌లో ఉపాధ్యాయురాలు సన్మానిస్తున్న దృశ్యం

పురస్కరించుకోని మాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచెందర్ పూల చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఆడ బిడ్డ సావిత్రాబాయి పూలేగా అవతరించాలని, స్త్రీ విద్యను ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మండల మాలి సంఘం అధ్యక్షులు రవీందర్, నాయకులు శశి, దేవేందర్‌లు పాల్గోన్నారు.

మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో పూల యువజన సంఘం వారి ఆధ్వర్యంలో సావిత్రి బాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి జాడి పోశయ్య పాల్గోని, ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి, అనంతరం పూలేను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లి సాగర్‌యాదవ్, ఉస్మానియా జెఎసి నాయకులు కస్తూరి శ్రీనాథ్, తెలంగాణ సోషల్ మిడియా ఫోరం రాష్ట్ర కో-ఆర్డినేటర్ గుడికందుల రమేష్, కళాశాల అద్యాపకులు, విద్యార్థులు పాల్గోన్నారు.

అనుమానితులను ప్రశ్నించాలి



కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ బ్యూరో,మనం న్యూస్: వివిధ ప్రాంతాలలో అనుమానాస్పదంగా కనిపించే అపరిచిత వ్యక్తులను కాలనీవాసులు ప్రశ్నించాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు అనుమానాలు వ్యక్తం అయినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. బుధవారం నాడు కరీంనగర్‌లోని సుభాష్‌నగర్ ప్రాంతంలో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.ఈసందర్భంగా ఉదయం 5గంటల నుండి 8గంటల వరకు పోలీసులు అనుమానాస్పద ప్రాంతాలు,ఇళ్ళలో సోదాలు నిర్వహించారు.అనంతరం పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి కాలనీవాసులతో మాట్లాడుతూ కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహణలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలు వెలుగులోకి రాకపోవడం అహ్వానించదగిన పరిణామమన్నారు.పోలీసులు ముందస్తుగా తీసుకున్న చర్యల ఫలితంగా నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకొలేదని తెలిపారు.పోలీసులు తీసుకుంటున్న చర్యలకు సహకరిస్తున్న అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞాతలు తెలిపారు. నేరుగా పోలీస్‌స్టేషన్‌లకు వచ్చి ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేకుండా అన్ని వర్గాల ప్రజల సౌకర్యార్థం పోలీస్‌శాఖ హాక్ ఐను అందుబాటులోకి తీసుకువచ్చిందని,స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్న ప్రతి పౌరుడు హాక్‌ఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొవాలని సూచించారు.హాక్‌ఐ వల్ల కలిగే వివిధ రకాల సౌకర్యాలను వివరించారు.రేయింబవళ్లు నిఘానేత్రంలో కరీంనగర్ కమీషనరేట్‌ను కొనసాగించేందుకు సిసి కెమరాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని,ప్రస్తుతం ఒక వ్యక్తి ఇంటి నుండి బయలుదేరి తన గమ్యస్థానం వరకు వేళ్లేక్రమంలో నాలుగు కెమరాల్లో నిక్షిప్తం అవుతున్నాయని,ఇది 40 కెమెరాల్లో నిక్షిప్తం అయ్యేలా చేసేందుకు తాము చేస్తున్న ప్రయాత్నానికి ప్రచలు సహకారం అందించాలని కోరారు. అక్రమ,అసాంఘిక కార్యకలలాపాలకు సంబంధించిన సమాచారం అందించే వారి పేర్లను గొప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సందర్భంగా సరైన దృవపత్రాలు లేని 32ద్విచక్ర వాహనాలు,నాలుగు ఆటోలు,గడువుతీరిన వంటనూనె,చాక్లెట్లు,గుట్కాను స్వాధీనం చేసుకున్నారు.50పైగా మంది కాలనీవాసులు హాక్‌ఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు.

నేను సైతంలో 12 సిసి కెమెరాల ఏర్పాటు

నేనుసైతం కార్యక్రమంలో భాగంగా సుభాష్‌నగర్‌లో 12 సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునేందుకు కాలనీవాసులు స్వచ్ఛందంగా ముందుకువచ్చారు. కార్పోరేటర్ గంట శ్రీనివాస్,రిటైర్డ్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ దవుద రాములు, మల్లేష్‌గౌడ్, వెంకట్‌రంగు, రాజ్‌కుమార్, కొమురయ్య, రాజునాయక్, రంగు శ్రీనివాస్‌లను పోలీస్ కమీషనర్ అభినందించారు.వారం రోజుల వ్యవధిలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి పి సంజీవ్‌కుమార్, ఎసిపి వెంకటరమణ, ఇన్స్‌పెక్టర్లు విజయ్‌కుమార్, మహేష్‌గౌడ్, శ్రీనివాసరావు,కారణ్, ఆర్ఐలు జానీమియా, మల్లేశం, వివిధ విభాగాలకు చెందిన 200 మంది పోలీసులు పాల్గోన్నారు.









మాడిన మధ్యాహ్నభోజనం

ఆకలి సమయంలో తోడైన అరటిపండ్లు... సిబ్బంది నిర్లక్ష్యమే అంటున్న అధ్యాపకులు

బెజ్జూర్, జనవరి3, (మనం న్యూస్) : బెజ్జూర్ మండలంలోని స్థానిక బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలో మాడిన మధ్యాహ్న భోజనం పెడుతున్నారని తెలియాగానే ఎస్సై, ఆదివాసీ జాగ్ సభ్యులు హుటా హుటిన చేరుకున్నారు. వివేరాల్లోకి వెలితే మధ్యాహ్న భోజనం మాడిపోయి గాటైన వాసన వస్తున్నట్లు, ఉడికి, ఉడకని భోజనం పెడుతున్నట్లు విద్యార్థులు తెలిపారు. ఇలాంటి భోజనం చేయడం ద్వారా విద్యార్థులు అనేక సార్లు అస్వస్థతకు గురైనట్లు, విద్యార్థులు ఖాళీ పెట్లు చేతిలో పట్టుకొని బిక్కు, బిక్కున దిక్కుతోచని స్థితిలో ఉన్నట్లు వారు తెలిపారు. తక్షణమే ఉపశయనం కోసం ఒక్కోక్కరికి రెండు అరటిపండ్లు అందజేసి, విద్యార్థినులతో మాట్లాడుతూ ఇలాంటి సమస్యలు ఇక ఎదరైతే కఠిన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. తమ గిరిజనుల పిల్లలకు సరైన విద్య, భోజన వసతి కల్పించుటలో ప్రభుత్వం, అధికారులు, ఐటిడిఏ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీనిపై జిల్లా కలెక్టరకు ఫిర్యాదు చేస్తామని, ఆదివాసీజెఎసి మండల అధ్యక్షులు సిడెం సకారం,ఉపాధ్యక్షులు కొర్తె తిరుపతి తెలిపారు.



అభివృద్ధికి సహకరించాలి


జగిత్యాల, జనవరి 3 (మనం న్యూస్): అభివృద్ధికి సహకరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ డా॥ ఎ. శరత్ అన్నారు.బుధవారం బీర్‌పూర్ మండలం లోని తుంగూర్ ఎర్ర చెరువు కాల్వ, రోళ్ళవాగు ఆధునీకరణ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రచెరువు కాల్వ భూసేకరణ విషయమై సర్వే చేపట్టి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.సాంకేతిక పరంగా తక్కువ భూసేకరణ చేసి ఎక్కువ లబ్ది పొందేలా చర్యలు చేపడుతామన్నారు.రోళ్ళవాగు ప్రాజెక్టు ఆధునీకరణతో 0.25 టీఎంసీల నిలువ 1టీఎంసీకి పెరగనున్నట్లు ఆయన తెలిపారు.

ప్రాజెక్టు ఆధునీకరణ పనులు త్వరిత గతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రాజెక్టు ఆధునీకరణలో ప్రాతమంత సశ్యశ్యామలంగా మారుతుందన్నారు.అనంతరం కలెక్టర్ హరితహారం వాటరింగ్ డేలో పాల్గొని మొక్కలకు స్వయంగా నీళ్ళు పోశారు.హరిత హారంలో నాటిన మొక్కలను రక్షించాలన్నారు.పచ్చదనంలోనే పర్యావరణం సమతుల్యం చెంది సకాలంలో వర్షాలు పడుతాయని అన్నారు.ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి రాజేశం, జగిత్యాల ఆర్డీఓ నరేందర్, డీఈ శత్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.



మురికి మున్సిపాలిటి

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 3, (మనం న్యూస్) : మంచిర్యాల మున్సిపాలిటి రాష్ట్రంలో గ్రేడ్-1 మున్సిపాలిటిగా గుర్తింపు పొందినప్పటకి దానికి తగిన రీతిన ఇక్కడి పాలకులు, మున్సిపల్ అధికారులు స్పందించడం లేదు. మున్సిపాలిటిలోని 32 వార్డులలో ఎక్కడ చూసినా చేత్తా, చేదారమే దర్శనమిస్తుంది. జనవరి నుండి కేంద్ర బృందం స్వచ్ఛ్ సర్వేక్షణ్ విషయంలో అన్ని మున్సిపాలిటిలను పరిశీలించడానికి రానున్నప్పటికి ఇక్కడి అధికారులు, పాలకులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారుల చొరవ లేకపోడంతో కిందిస్థాయి సిబ్బంది ఆలసత్వం వలన మున్సిపాలిటి మురికి కూపంగా మారుతుంది. గతంలో మున్సిపాలిటికి రాష్ట్రస్థాయిలో మంచి పేరున్నప్పటకిని ప్రస్తుతం ఆ పేరును నిలబెట్టుకోవడంలో పాలకులు, అధికారులు ముందుకు రావడం లేదు. ఎక్కడా చూసినా డ్రైనేజీ జామ్ కావడం వల్ల దుర్గంధం వెదజల్లి ప్రజలకు ఇబ్బంది కరంగా ఉంటుంది. అదే విధంగా డ్రైనేజీ నుండి తొలగించిన చెత్తను అక్కడే వేయడంతో ఈ పరిస్థితి మరింత విషమంగా మారింది. డ్రైజీని నుండి తీసిన చెత్తను రెండు, మూడు రోజులకు తొలగించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కూరగాయాల మార్కెట్ ఏరియాలో కుల్లిపోయిన కూరగాయాలు, చెత్తా, చేదారం దాని ప్రక్కనే బాలికల ఉన్నత పాఠశాల ముందు ఉన్న రోడ్డుపైనే పడవేయడం నిత్య కృత్యంగా మారింది. దీని వల్ల పాఠశాలకు వెళ్ళె విద్యార్థినిలు, కూరగాయాల మార్కెట్‌కు వచ్చే వేల మంది వినియోగదారులు అనేక ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. మార్కెట్ ప్రక్కనే బాలికల వసతి గృహం ఉండడం వల్ల కూల్లిన వాసన విద్యార్థులు పీల్చుకోవడంతో ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల కూరగాయాల మార్కెట్ నుండి వచ్చినా చెత్తా, చేదారంను వెంట, వెంట తొలగించలేకపోతున్నారు. ఏండ్ల తరబడి ఇదే విధానం కొనసాగినా అధికారులు కానీ, పాలకులు కానీ ఈ విషయంలో స్పందిచడం లేదు. కూరగాయాల మార్కెట్ కొంత మంది దళారుల చేతిలో ఉండడం వల్ల దళారులు అధికారులను మచ్చిక చేసుకోవడంతో ఈ విధానం అలాగే కొనసాగుతుందని విమర్శలు ఉన్నాయి. అదే విధంగా ఎక్కడ చూసినా తాగునీటి సమస్య, డ్రైజేజీ సమస్య, పారిశుద్ధ్య విషయంలో అనేక విమర్శలు ఉన్నాయి. గ్రేడ్-1 మున్సిపాలిటి అయినప్పటికిని రోజు రోజుకు పెరుగుతున్నా జనాభాకు అనుకూలంగా అధికారులు స్పందించకుండా ప్రజల సమస్యలు పట్టించుకోనట్లు వ్యవహరిస్తున్నట్లుగా విమర్శలు ఉన్నాయి. అదే విధంగా రోడ్ల విషయంలో నాసిరకంగా రోడ్లను వేస్తూ కేవలం కమీషన్లకే ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజల, మున్సిపాలిటి అభివృద్ధిపైన దృష్టి సారించలేదనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రేడ్-1 మున్సిపాలిటిని మురికి మున్సిపాలిటిగా మార్చకుండా, కాసులకు కక్కుర్తి పడకుండా అభివృద్ధికి తోడ్పాడలని పట్టణ ప్రజలు కొరుకుంటున్నారు.





విభాగ్ స్థాయి ఖేల్‌కుద్ పోటీలు ప్రారంభం



మంచిర్యాల ప్రతినిధి, జనవరి 3, (మనం న్యూస్) : మంచిర్యాలజిల్లా హాజీపూర్ మండలంలోని రాంపూర్‌లో గల శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో ఐదు జిల్లాలకు సంబంధించిన విభాగ్ స్థాయి ఖేల్‌కుద్ పోటీలు ఘనంగా ప్రారంభించడం జరిగింది. మంచిర్యాల జిల్లా విద్యాధికారి రవికాంత్ జ్యోతిప్రజ్వలన గావించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విబాగ్ స్థాయిలో పోటీల్లో పాల్గోనడం అదృష్టంగా భావిస్తున్నానని, శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో చదువుతో పాటు, నైతిక విలువలు కూడా బోధిస్తారని, ఇంగ్లీష్ మీడియం కూడా ఇక్కడ ప్రారంభించడం ఎంతో సంతోషకరమని, సరస్వతీ శిశుమందిర్ విద్యార్థులకు భారతీయ సంస్కృతి, నైతిక విలువలతో పాటు, హైందవ సంస్కృతిని కాపాడే భావాలు కాల్గింటారని, ఈ వేద భూమి, కర్మ భూమిలో మన సంస్కృతిని కాపాడుకునే పరిస్థితి ఉందని, అవి శిశుమందిర్ పాఠశాలతోనే సాధ్యం అవుతుందని అన్నారు.



ఈ సందర్భంగా విద్యార్థులకు పరుగు పం దెం, కోక్కో, కబాడ్డీ, నాటకాలు, నృత్యాలు, పిరమిడ్స్ లాంటి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవాస పాఠశాల అధ్యక్షులు మాదవరపు వినయ్ ప్రకాష్‌రావు, రామంగుడం వెహికల్ ఇన్‌స్పెక్టర్ రంగరావు, జిల్లా వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వివేకానంద రెడ్డి, కాటం రవిందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఇటిలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు. పరుగుపందెం విభాగంలో రాంపూర్‌కు చెందిన ఉదయ్, లాంగ్‌జంప్ విభాగంలో రాంపూర్‌కుచెందిన దీపక్, హై జంప్ విభాగంలో రాంపూర్‌కు చెందిన ఉదయ్, షార్ట్‌పుట్ విభాగంలో రాంపూర్‌కుచెందిన శ్రీనివాస్, డిస్కత్రో విభాగంలో రాంపూర్‌కుచెందిన సిహెచ్.కౌశిక్, చెక్ విభాగంలో సిద్ధిపేటకు చెందిన ఇస్లావత్ శ్రీనివాస్‌లు ప్రథమ స్థానంలో నిలిచారు. గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు జ్ఞాపికలను అందించి,క్రీడల్లో ముందుండాలని, చదువుతో పాటు మానసిక, శారీక ధృడత్వం అవసరమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు.



అయ్యప్ప స్వామి పడిపూజ

వీర్నపల్లి, మనం న్యూస్: వీర్నపల్లి మండల కేంద్రంలో అయ్యప్పస్వామి పడిపూజ అత్యంత భక్తి శ్రద్దలతో భజన కార్యక్రమలతో స్వామి వారిని రాథోత్సవంలో హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి వారిని పురవిదులలో ఊరేగింపు నిర్వహించినారు.అనంతరం భక్తులు అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గోన్నారు.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి గురుస్వామి, కళ్యాణ్ ,సత్తిలాల్, శ్రీనివాస్, భూక్య రాములు, నీలం రాజేష్,నెరల్లా ముత్యం,గుగులోతు తిరుపతి, గురుస్వాములు, భక్తులు తదితరులు పాల్గోన్నారు.



1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

హిస్టరీ

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీ తోపాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
 1) వావిలాల గోపాలకృష్ణయ్య
 2) తెన్నేటి విశ్వనాథం
 3) అయ్యదేవర కాళేశ్వరరావు
 4) ఎర్నేని సుబ్రమణ్యం
2. కిందివాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
 1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
 2) గైడ్ టు జాగ్రఫీ
 3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ
3. ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్‌ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
 1) 1784 2) 1786
 3) 1788 4) 1792
4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
 1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
 3) మీర్ మహబూబ్ అలీఖాన్
 4) మీర్ ఉస్మాన్ అలీఖాన్
5. కిందివాటిలో సరైన జత ఏది?
 1) కాకినాడ బాంబు కేసు - ప్రతివాది వెంకట భయంకరాచారి
 2) సీతానగర ఆశ్రమం - తూర్పుగోదావరి
 3) చిదంబరం పిళ్లై - తిరునల్వేలి కేసు
 4) పైవన్నీ సరైనవే
6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
 1) దేశీయకొండ పట్టణం
 2) వాలికొండాపురం
 3) బేతవోలు 4) రేవతీ ద్వీపం
7. ఎవరిని వివాహమాడడంతో ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్‌కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
 1) కేథరిన్ 2) మేరీ
 3) ఇసబెల్లా 4) విక్టోరియా
8. పోర్చుగీసువారు గోవాను శ్రీకృష్ణదేవ రాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించార?
 1) 1509 2) 1510
 3) 1515 4) 1527
9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
 1) లార్డ్ హెన్నీ హార్డింజ్
 2) చార్లెస్ మెట్‌కాఫ్
 3) లార్డ్ విలియం బెంటింక్
 4) లార్డ్ ఎల్లెన్‌బరో
10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాల యాన్ని డి.కె.కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
 1) 1914 2) 1916
 3) 1918 4) 1920
11. మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ప్రారంభించినవారెవరు?
 1) రెండో చార్లెస్ 2) రెండో జేమ్స్
 3) ఐదో కింగ్ జార్జి 4) మొదటి చార్లెస్
12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశారు?
 1) 1806 2) 1816
 3) 1818 4) 1822
13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
 1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
 2) మాగంటి అన్నపూర్ణమ్మ
 3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
 4) యామినీ పూర్ణతిలకం
14. కిందివారిలో బొబ్బిలి యుద్ధంతో సంబంధం లేనివారు?
 1) తాండ్ర పాపారాయుడు
 2) విజయరామరాజు
 3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్
15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైనవారెవరు?
 1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
 2) ఎ.సి.మజుందార్
 3) మోతీలాల్ నెహ్రూ
 4) చిత్తరంజన్‌దాస్
16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
 1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
 3) సోంప్రకాశ్ 4) వేద ప్రకాశ్
17. ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
 1) 1950 ఏప్రిల్ 18
 2) 1951 మే 16
 3) 1950 మే 16
 4) 1951 ఏప్రిల్ 18
18. గాంధీ - ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి5) ఎక్కడ జరిగింది?
 1) వారణాసి 2) పూణె
 3) వార్ధా 4) ఢిల్లీ
19. రాజసౌధముల నగరం అని దేన్ని పిలిచేవారు?
 1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
 3) జైపూర్ 4) కలకత్తా
20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
 1) మెహదీ నవాజ్‌జంగ్
 2) వినాయకరావు కొరాట్కర్
 3) దిగంబరరావు బిందూ
 4) జి.ఎస్.మేల్కోటి
21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
 1) హైదరాలీ 2) టిప్పుసుల్తాన్
 3) నిజాం ఆలీఖాన్ 4) సలాబత్ జంగ్
22. వందేమాతరం ఉద్యమం సమయంలో 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
 1) యూకో బ్యాంక్ 2) ఆంధ్రా బ్యాంక్
 3) ఇండియన్ బ్యాంక్
 4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
 1) ఆదోని 2) ముండ్లపాడు
 3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ
24. స్వరాజ్ అనే మాటను ఏ ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
 1) 1906 2) 1908
 3) 1909 4) 1910
25. యంగ్ బెంగాల్ ఉద్యమం ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
 1) 1824 2) 1826
 3) 1828 4) 1832
26. కిందివారిలో మహర్షి అనేది ఎవరి బిరుదు?
 1) మోతీలాల్ నెహ్రూ
 2) బులుసు సాంబమూర్తి
 3) సి.రాజగోపాలాచారి 4) సి.ఆర్.దాస్
27. బెంగాల్ టైగర్ అని ఎవరిని పిలిచేవారు?
 1) రాబర్ట్ క్లైవ్ 2) లార్డ్ కారన్‌వాలీస్
 3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ
28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
 1) 1813 చార్టర్ చట్టం
 2) 1833 చార్టర్ చట్టం
 3) 1781 జుడికేచర్ చట్టం
 4) 1793 చార్టర్ చట్టం
29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్‌దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశారు?
 1) ఒడిశా 2) గుజరాత్
 3) మహారాష్ట్ర 4) బెంగాల్
30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ ఎవరు?
 1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
 3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ
31. భారతదేశంలో విప్లవాల కేంద్రం అని పిలిచే ప్రాంతం ఏది?
 1) దండి 2) చంపారన్
 3) మీరట్ 4) కాన్పూర్
32. షాబందర్ అధికారి విధి?
 1) అంత:పుర విషయాలు
 2) విద్యా విషయాలు
 3) ఓడరేవు విషయాలు
 4) యుద్ధ విమానాలు
33. ఫ్రెంచ్‌వారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలివెళ్లిపోయారు?
 1) 1954 2) 1959
 3) 1961 4) 1962
34. శిశిరకుమార్ ఘోష్ అమృత్ బజార్ పత్రికను ఎక్కడి నుంచి ప్రచురించారు?
 1) కలకత్తా 2) మద్రాస్
 3) బొంబాయి 4) కాన్పూర్
35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటిష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
 1) వెల్లస్లీ నిధి 2) బెంటింక్ నిధి
 3) మెట్కాఫ్ నిధి 4) క్లైవ్ నిధి
36. పూనా ఒప్పందం అంటే?
 1) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
 2) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
 3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాలవారికి కేటాయింపు
 4) షెడ్యూల్ కులాలవారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం
37. కిందివాటిలో సరైన జత ఏది?
 1) యానాం - ఫ్రెంచ్
 2) గోవా - పోర్చుగీసు
 3) పులికాట్ - డచ్చి
 4) పైవన్నీ సరైనవే
38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
 1) సి.రాజగోపాలాచారి
 2) లార్డ్ మౌంట్‌బాటన్
 3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
 4) కె.ఎం.ఫణిక్కర్
39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
 1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
 3) సికిందర్‌లోడి 4) ఇబ్రహీంలోడి
40. దాదాబాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
 1) ది లండన్ ఇండియన్ సొసైటీ
 2) ఇండియన్ అసోసియేషన్
 3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
 4) లండన్ పార్సీ సొసైటీ
41. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజ ప్రతినిధురాలిగా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
 1) 1905 2) 1907
 3) 1910 4) 1912
42. పాలేరు అనే నాటకం రాసిందెవరు?
 1) ఎండ్లూరి సుధాకర్
 2) కత్తి పద్మారావు
 3) బొజ్జా తారకం 4) బోయి భీమన్న
43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
 1) పోర్చుగీసువారు 2) డచ్చివారు
 3) బ్రిటిషర్లు 4) ఫ్రెంచ్‌వారు
44. కిందివాటిలో సరికాని జత ఏది?
 1) ప్రపుల్ల చంద్రరాయ్ - బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
 2) కామన్‌వీల్ పత్రిక - అనిబిసెంట్
 3) ప్రాచ్య కళల అధ్యయన కేంద్రం - అవనీంద్రనాథ్ ఠాగూర్
 4) రిప్పన్ కళాశాల సాపన - డబ్ల్యూసీ బెనర్జీ
45. పోర్చుగీసువారితోపాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
 1) హ్యూజినాట్స్ 2) ప్యూరిటర్లు
 3) టాబరెట్లు 4) జెస్యూట్లు
46. మైకేల్ మదుసూధన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
 1) కన్నడం 2) బెంగాలీ
 3) పంజాబీ 4) ఒరియా
47. ఇంగ్లిష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
 1) మొదటి షా ఆలం
 2) బహదూర్‌షా జాఫర్
 3) ఔరంగజేబు 4) షాజహాన్
48. అమర్ సోనార్ బంగ్లా గీతాన్ని రాసినవారెవరు?
 1) మైకేల్ మదుసూదన్ దత్
 2) ముల్కరాజ్ ఆనంద్
 3) దీనబంధు మిత్ర
 4) రవీంద్రనాథ్ ఠాగూర్
49. ఇంగ్లండ్‌లో ఉన్న ఇండియన్ హౌస్ ఎవరి కార్యాలయం పేరు?
 1) ఎస్ఎ డాంగే 2) వి.డి.సావర్కర్
 3) దాదాబాయ్ నౌరోజీ
 4) శ్యాంజీ కృష్ణవర్మ
50. 1930లో ముస్లింలీగ్ వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
 1) పాట్నా 2) అలహాబాద్
 3) లాహోర్ 4) ఢాకా
51. కలకత్తా చీకటి గది ఉదంతం నాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
 1) వర్సిట్టార్ 2) రాబర్ట్ క్లైవ్
 3) వాట్సన్ 4) డ్రేక్
52. కిందివాటిలో సరైన జత ఏది?
 1) రామ్‌గడ్ ఐఎన్‌సీ - 1940
 2) సేనాపతి బాపట్ - అభినవ భారతి
 3) ఓరుగంటి వెంకటసుబ్బయ్య - పల్లిపాడు ఆశ్రమం
 4) పైవన్నీ సరైనవే
53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
 1) 1764 అక్టోబర్ 22
 2) 1791 నవంబర్ 16
 3) 1757 ఆగస్టు 12
 4) 1765 జూన్ 20
54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
 1) రామ్సే మెక్‌డోనాల్డ్
 2) లాయిడ్ జార్జి
 3) గ్లాడ్‌స్టోన్ 4) స్టాన్లీ బాల్డ్విన్
55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
 1) లాంగల్ 2) ది సోషలిస్ట్
 3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4; 2) 3; 3) 1; 4) 1; 5) 4; 6) 2; 7) 1; 8) 2; 9) 1; 10) 2; 11) 3; 12) 3; 14) 4; 15) 4; 16) 2; 17) 4; 18) 4; 19) 4; 20) 3; 21) 2; 22) 3; 23)4; 24) 1; 25) 1; 26) 2; 27) 4; 28) 3; 29) 2; 30) 2; 31) 4; 32) 3; 33) 1; 34) 1; 35) 4; 36) 3; 37) 4; 38) 2; 39) 3; 40) 1; 41) 2; 42) 4; 43) 1; 44) 4; 45) 4; 46) 2; 47) 3; 48) 4; 49) 4; 50) 2; 51) 4; 52) 4; 53) 1; 54) 2; 55) 2.

అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
బయాలజీ

1. పురుషుల్లో ఊపిరితిత్తుల సంకోచ - సడలికలకు తోడ్పడే అవయం ఏది?
1) గ్రసని 2) వాయునాళం
3) పక్కటెముకలు 4) విభాజక పటలం

2. ప్రయోగశాలల్లో ఉపయోగించే లిట్మస్ పేపర్‌ను దేనితో తయారుచేస్తారు?
1) మష్రూమ్స్ 2) డయాటమ్స్
3) లైకెన్లు 4) వృక్ష ప్లవకాలు

3. కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియ ఎక్కడ ప్రారంభమవుతుంది?
1) నోరు 2) ఆహార వాహిక
3) జీర్ణాశయం 4) చిన్న పేగు

4. మైటోకాండ్రియాలను కణశక్తి భాండాగారాలు అని పిలుస్తారు? ఇవి కింద పేర్కొన్న వాటిలో దేనిలో లోపించి ఉంటాయి?
1) కేంద్రక పూర్వజీవులు
2) పక్వ ఆర్‌బీసీలు
3) నిజకేంద్రక జీవులు 4) 1, 2

5. హృదయ స్పందన, వాంతులు, తుమ్ములు, దగ్గు, మింగడం లాంటి చర్యలు మెదడులోని ఏ విభాగం ఆధీనంలో ఉంటాయి?
1) మజ్జాముఖం (మెడుల్లా అబ్లాంగేటా)
2) వెన్నుపాము
3) అనుమస్తిష్కం 4) మస్తిష్కం

6. భూమిని శుభ్రపరిచే జీవులు (స్కావెంజర్స్ ఆఫ్ ఎర్త్) అని వేటిని పిలుస్తారు?
1) శైవలాలు 2) బ్యాక్టీరియా
3) డయాటమ్స్ 4) వృక్ష ప్లవకాలు

7. సుగంధ ద్రవ్యాలుగా ఉపయోగించే లవంగాలు మొక్కలోని ఏ భాగానికి చెందినవి?
1) ఆకులు 2) కాండం 3) మొగ్గలు
4) ఎండిన విప్పారని పూమొగ్గలు

8. ఎరాయిడ్లలో పరాగ సంపర్కానికి సహాయపడేవి ఏవి?
1) నత్తలు 2) తేనెటీగలు
3) పాములు 4) మౌత్‌లు

9. పక్షులు, గబ్బిలం రెండూ ఎగిరే జీవులే. కానీ, ఆ రెండింటికి మధ్య భేదం?
1) విభాజక పటలం
2) గుండెలో నాలుగు గదులు
3) రెక్కలు 4) మెదడు

10. లైసోజోమ్‌లు ఎక్కువగా ఉండే కణాలు?
1) ఎర్రరక్త కణాలు 2) విసర్జక కణాలు
3) గ్రంథి కణాలు 4) జీర్ణక్రియ కణాలు

11. వృక్ష కణంలో మాత్రమే ఉండే కణాంగాలు ఏవి?
1) గాల్జీ సంక్లిష్టాలు
2) మైటోకాండ్రియా
3) ప్లాస్టిడ్లు 4) ఫ్లాస్మిడ్లు

12. ఆకర్షణ పత్రాలు, ఫలాలు.. పసుపు, నారింజ రంగులో ఉండటానికి కారణం?
1) ల్యూకోప్లాస్టులు 2) అమైలోప్లాస్టులు
3) క్రోమోప్లాస్టులు 4) క్లోరోప్లాస్టులు

13. కిందివాటిలో క్రోమోజోమ్‌లకు సంబంధించిన క్రియ ఏది?
1) శరీర పెరుగుదల 2) శ్వాసక్రియ
3) శోషణం 4) అనువంశికం

14. DNAలో ఉండే RNAలో లేనిది ఏది?
1) అడినిన్ 2) గ్వానైన్
3) థైమిన్ 4) సైటోసీన్

15. m-RNA సంశ్లేషణ చెందే విధానాన్ని ఏమంటారు?
1) ప్రతికృతి 2) అనువాదం
3) ట్రాన్స్‌లోకేషన్ 4) అనులేఖనం

16. వేరు కొనలో ఒక కణం నుంచి 128 కణాలు ఏర్పడటానికి ఎన్ని సమ విభజనలు జరగాలి?
1) 128 2) 127
3) 64 4) 32

17. కణ విభజనలోని ఏ దశలో DNA రెట్టింపు అవుతుంది?
1) G-1 దశ 2) S-దశ
3) G-2 దశ 4) మధ్యస్థ దశ

18. క్షయకరణ విభజనలో పారగతి జరిగే దశ?
1) డిప్లోటీన్ 2) జైగోటీన్
3) పాకిటీన్ 4) డయాకైనెసిన్

19. కణజాల వర్ధనం అనే భావన గురించి పేర్కొన్నవారు?
1) హపెమిస్టర్ 2) హేబర్‌లాంట్
3) హన్‌స్టయిన్ 4) హన్నిగ్

20. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారుచేయడానికి కావాల్సిన పదార్థం?
1) అగార్-అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

21. కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలని నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వ రేఖ

22. జతపరచండి
కణజాలం
i) స్థూలకోణ కణజాలం
ii) దృఢ కణజాలం
iii) దారువు
iv) పోషక కణజాలం
విధులు
a) నిర్జీవ యాంత్రిక కణజాలం
b) సజీవ యాంత్రిక కణజాలం
c) నీటి రవాణా
d) ఆహార పదార్థాల రవాణా
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-c, iv-d
3) i-d, ii-c, iii-b, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a

23. మొక్కల్లో పార్శ్వ వేర్లు దేని నుంచి ఉద్భవిస్తాయి?
1) బాహ్యచర్మం 2) అంతశ్చర్మం
3) పరిచక్రం 4) దవ్వ

24. కాస్పేరియన్ మందాలు ఉండటం దేని ముఖ్య లక్షణం?
1) పరిచక్రం 2) బాహ్యచర్మం
3) అంతశ్చర్మం 4) దవ్వ

25. పారిశ్రామికంగా ఏ మొక్క నుంచి బెండును ఉత్పత్తి చేస్తున్నారు?
1) యూకలిప్టస్ 2) ఓక్ వృక్షం
3) రావి 4) వెదురు

26. బెండు కణాల్లో ఉన్న కణ కవచం దేనితో నిర్మితమవుతుంది?
1) సెల్యులోజ్ 2) కైటిన్
3) సుబరిన్ 4) క్యూటిన్

27. ఆపిల్‌లో తినగలిగే భాగ స్వరూపం?
1) మధ్య ఫలకవచం 2) బీజదళాలు
3) పుష్పాసనం 4) అంత: ఫలకవచం

28. జీడి మామిడి ఫలంలో తినగలిగే భాగం స్వరూపం?
1) బీజ కవచం 2) పుష్పాసనం
3) మధ్య ఫలకవచం 4) పుష్పవృంతం

29. కొన్ని ఫలాలు వాటి తినగలిగే భాగాలకు సంబంధించి సరైన జత?
ఎ) మృదుఫలం - వంగ - పూర్తి ఫలం
బి) హెస్పరిడియం - నిమ్మ - అంతఃఫలకవచంపైన ఉండే రసయుత కేశాలు
సి) టెంక ఉన్న ఫలం - కొబ్బరి - కణ ద్రవయుత అంకురచ్ఛదం
డి) లోమేంటం - చింత - పూర్తి పటం
1) ఎ, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

30. అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?
1) స్ట్రైగా 2) రఫ్లేషియా
3) ఒరబాంకి 4) సాంటాలమ్

31. సాంటాలమ్ ఆల్బ్.. చిన్న మొక్క దశలో ఏ విధంగా ఉంటుంది?
1) సంపూర్ణ కాండ పరాన్న జీవి
2) సంపూర్ణ వేరు పరాన్నజీవి
3) పాక్షిక వేరు పరాన్న జీవి
4) పాక్షిక కాండ పరాన్న జీవి

32. హ్యూగోడీవ్రీస్.. మొదటిసారిగా ఉత్పరివర్తనాలను దేనిలో గమనించారు?
1) మొక్కజొన్న 2) ఈనోథీరా
3) డ్రాసోఫిలా 4) బార్లీ

33. జతపరచండి
ఫైటో హార్మోన్లు
i) జిబ్బరెల్లిన్లు ii) ఆక్సిన్లు
iii) ఇథిలీన్ iv) సైటోకైనిన్లు
ప్రభావం
a) రిచ్‌మాండ్ లాంగ్ ప్రభావం
b) ట్రిపుల్ అనుక్రియ పెరుగుదల
c) బార్లీ విత్తనాలు మొలకెత్తడం
d) అగ్రాధిక్యత
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-b, ii-d, iii-c, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a

34. బ్యాక్టీరియాలో జన్యు పున:సంయోజనం (ప్రత్యుత్పత్తి) ఎన్ని విధాలుగా జరుగుతుంది?
ఎ) సంయుగ్మం బి) జన్యు పరివర్తనం
సి) జన్యు వాహనం
1) ఎ, బి, సి 2) ఎ
3) బి, సి 4) ఎ, సి

35. నిశ్చితం (A): పూతికాహారి బ్యాక్టీరియాలను ప్రకృతిలోని పారిశుధ్య పనివారు అని పిలుస్తారు.
కారణం(R): ఇవి పరిసరాలను పరిశుభ్రం చేస్తాయి.
1) (A), (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A), (R)లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.

36. జతపరచండి.
వైరస్ రకం
i) బ్యాక్టీరియోఫాజ్ ii) మైకోఫాజ్
iii) జైమోఫాజ్ iv) సయనోఫాజ్
దాడి చేసే అతిథేయి
a) శిలీంధ్రాలు
b) సయనో బ్యాక్టీరియాలు
c) బ్యాక్టీరియాలు d) జంతువులు
e) ఈస్ట్
1) i-b, ii-e, iii-a, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-a, iii-c, iv-b

37. నిశ్చితం (A): వైరస్‌లను న్యూక్లియో ప్రొటీన్ రేణువులు అంటారు.
కారణం (R): ఇవి ప్రొటీన్లు, కేంద్రకామ్లాలతో తయారవుతాయి.
1) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.

38. జతపరచండి.
జాబితా-1
i) హైడ్రోఫోనిక్స్
ii) బాష్పోత్సేక నిరోధం
iii) స్పోటో ఎక్టివ్
iv) గర్డలింగ్ ప్రయోగం
జాబితా-2
a) ద్రవోద్గమంలో దారువు పాల్గొంటుందని నిరూపించడం
b) పత్ర రంధ్రాలు మూసుకోవడాన్ని ప్రేరేపించడం
c) మృత్తికా రహిత మొక్కల వర్ధనం
d) పత్ర రంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
e) పత్రరంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-c, ii-d, iii-b, iv-a
4) i-c, ii-a, iii-b, iv-d

39. ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ యాంటీ బయోటిక్స్ ఔషధాలను (వినియోగ అవసరాలను బట్టి) ఎన్ని రకాలుగా వర్గీకరించింది?
1) యాక్సెస్ గ్రూప్ (అమాక్సి సిలిన్)
2) వాచ్ గ్రూప్ (సిప్రోఫ్లోక్సాసిన్)
3) రిజర్వ్ గ్రూప్ (కొలిస్టిన్, సెవలోస్పోరిన్)
4) పైవన్నీ

40. జతపర్చండి
పరాన్న జీవులు
i) ఎంటమీబా హిస్టోలెటికా
ii) ట్రిపనోమా గాంబియన్సీ
iii) ప్లాస్మోడియం వైవాక్స్
iv) వుచరేరియా బ్రాన్‌కాఫ్టి
వ్యాధులు
a) అతి నిద్ర
b) అమీబిక్ డిసెంట్రీ
c) మలేరియా
d) ఆంత్రాక్స్
e) బోదకాలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-d, iv-e
3) i-b, ii-a, iii-c, iv-e
4) i-c, ii-b, iii-d, iv-e

41. జతపరచండి
జాబితా-1
i) హెర్పటాలజీ ii) ఇక్తియాలజీ
iii) ప్రినాలజీ iv) ఇథాలజీ
జాబితా-2
a) మెదడు అధ్యయనం
b) చేపల అధ్యయనం
c) సరీసృపాల అధ్యయనం
d) ఆవరణ శాస్త్రం
e) జంతువుల ప్రవర్తన అధ్యయనం
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-c, ii-b, iii-a, iv-e
3) i-c, ii-b, iii-a, iv-d
4) i-c, ii-a, iii-b, iv-e

42. కిందివాటిలో ముఖ బాహ్య జీర్ణక్రియ ఉన్న జీవి ఏది?
1) బొద్దింక 2) సముద్ర నక్షత్రం
3) జలగ 4) పైలా

43. కిందివాటిలో సరికాని జత ఏది?
ఎ) ఎడ్రినలిన్ - బీపీకి కారణమైన హార్మోన్
బి) ఆక్సిటోసిన్ - పాల ఉత్పత్తికి తోడ్పడే హార్మోన్
సి) థైరాక్సిన్ - చిరుకప్ప రూప విక్రియకు తోడ్పడుతుంది
1) ఎ, బి, సి 2) బి
3) ఎ, సి 4) ఎ, బి

44. ప్రాణాంతకమైన (మాలిగ్నెంట్) మలేరియాకు కారణం?
1) ప్లాస్మోడియా మలేరియే
2) ప్లా-ఫాల్సీపెరం
3) ప్లా-ఓవేలి 4) ప్లా-వైవాక్స్

45. కిందివాటిలో టైఫాయిడ్ లక్షణం కానిది ఏది?
1) లో పల్స్‌రేట్, హై ఫీవర్
2) పొత్తి కడుపులో నొప్పి, హైపల్స్‌రేట్
3) లో పల్స్‌రేట్‌తోపాటు తరచుగా మల విసర్జన
4) 1, 2

46. బోదకాలు వ్యాధి దేనివల్ల వస్తుంది?
1) ప్రోటోజువా పరాన్నజీవి
2) బ్యాక్టీరియా 3) వైరస్
4) హెల్మింథిస్ పరాన్నజీవి

47. కిందివాటిలో బ్యాక్టీరియా వల్ల కలిగే వ్యాధి ఏది?
ఎ) హన్‌సన్స్ డిసీజ్
బి) మీజిల్స్ సి) ఎల్లో ఫీవర్
డి) లాక్‌జా ఇ) ఊపింగ్‌కాఫ్
ఎఫ్) ఫ్లూ
1) ఎ, డి, ఇ 2) ఎ, బి, సి
3) ఎ, డి, ఎఫ్
4) ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్

48. జతపరచండి.
ఆల్కలాయిడ్స్
i) ఎల్ఎస్‌డి
ii) కెఫిన్
iii) కొకైన్
iv) హసిస్
మొక్కలు
a) ఎరిత్రోక్సైలాన్
b) కాఫియా అరాబికా
c) కెన్నాబిస్
d) ఎర్గాట్
e) కమెల్లియా సయనెన్సిస్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-d, ii-a, iii-b, iv-c
4) i-b, ii-c, iii-d, iv-c

49. పొగాకు నుంచి లభించే నికోటిన్ దేన్ని విడుదల చేయడం ద్వారా కేంద్ర నాడీ వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది?
1) డోపమైన్ 2) అడ్రినలిన్
3) హిస్టమిన్ 4) సెరటోనిన్

సమాధానాలు

1) 4;	2) 3;	3) 1;	4) 4;
5) 1;	6) 2;	7) 4;	8) 1;
9) 1;	10) 4;	11) 3;	12) 3;
13) 4;	14) 3;	15) 4;	16) 2;
17) 2;	18) 3;	19) 2;	20) 1;
21) 2;	22) 2;	23) 3;	24) 3;
25) 2;	26) 3;	27) 3;	28) 4;
29) 3;	30) 2;	31) 3;	32) 2;
33) 4;	34) 1;	35) 1;	36) 4;
37) 1;	38) 3;	39) 4;	40) 3;
41) 2;	42) 2;	43) 2;	44) 2;
45) 2;	46) 4;	47) 1;	48) 2;
49) 2.			

సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

వేములవాడ, జనవరి 3, మనం న్యూస్‌: నూకలమర్రి గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిత్రీ బాయి పూలేకు పూల వేసి గ్రామస్థులందరు నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మన దేశంలో విద్య అనే అంశాన్ని బాలికలకు, అట్టడుగు వర్గాల ప్రజలకు అందించిన మొట్టమొదటి వ్యక్తుల్లో జ్యోతిరావుపూలే సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవం రోజును అధికారికంగా జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పిట్టల వెంకటేష్‌కుమార్, ఎంపీపీ పెండ్యాల తిరుపతి, బొడ్డు నారాయణ పెండ్యాల శంకర్, పొత్తూరి రవి, పొత్తూరి ఉమేష్, జోగం రాకేష్, కైర రాఘవులు, చారి, పొత్తూరి అనీల్, సుమన్, పొత్తూరి దుర్గయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.


సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలను సమర్పిస్తున్న నాయకులు

టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి

వేములవాడ, జనవరి 3, మనం న్యూస్‌: స్థానిక వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీమాస్ ఫోరం జిల్లా కార్యవర్గ సభ్యులు ముక్కికాంత అశోక్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారంటే కేవలం సావిత్రి బాయి పూలే కృషిచేసి కృషే అని కొనియాడారు. జనవరి 3న అంతర్జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం అశోక్, ఎం రాజు, శంకర్, పసుల మారుతి, వి అరవింద్, వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవం

జమ్మికుంట మనంన్యూస్ (జనవరి 3):భారతదేశపు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయరాలు సావిత్రిబాయి పూలే 187వ జన్మదినోత్సవాన్ని పట్టణంలోని న్యూమిలీనియం పాఠశాలలో టిజేఏసి ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు ,పండ్లు పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిజేఏసి హుజూరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ పత్తి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి ఆశయసాధనలో అనేక అవమానాలు ఎదుర్కొన్న అలసిపోలేదని ,నిరాశచెందలేదని ఆయన గుర్తు చేశారు. నేటి విద్యార్థినీలు కూడా సమస్యలపై పోరాడి జీవితంలో ఎన్నుకున్న అంశాన్ని సాధించేవరకు ఎలాంటి అవంతారాలు ఎదురైన నిర్విరామంగా కృషిచేస్తే మంచి ఫలితం లభిస్తుందని ఆయన విద్యార్థినీలకు వివరించారు. ఉపాధ్యాయినీలకు జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ముసిపట్ల తిరుపతిరెడ్డి, వీణవంక టిజేఏసి కన్వీనర్ పెరుమాండ్ల సంపత్‌గౌడ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సుద్దాల, మామిడిపల్లి పాఠశాలలో జయంతి ఉత్సవాలు...


మామిడిపల్లిలో నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

భారత దేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జయంతి సందర్భంగా విద్యార్థులకు సంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఇక్కడ ఎస్ఎంసీ చైర్మన్ ఎరవెల్లి విజయ్, ప్రధానోపాధ్యాయుడు బి.రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

టీయూడబ్ల్యుజేహెచ్-143 నూతన సభ్యత్వం

వేములవాడ, జనవరి 3, మనం న్యూస్‌: వేములవాడ పట్టణంలోని టియూడబ్ల్యుజేహెచ్-143 నూతన సభ్యత్వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బిజిగిరి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, రాంగోపాల్‌లు మాట్లాడుతూ అల్లం నారాయణ ఆధ్వర్యంలో తలపెట్టిన టియుడబ్ల్యుజే-143 యూనియన్ బలోపేతానికి జర్నలిస్టులందరు కృషిచేయాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి జర్నలిస్టులందరికి అక్రిడేషన్ ఇప్పించిందని, హెల్త్‌కార్డుల విషయంలో జర్నలిస్టు కుటుంబాలందరికి వర్తించేలా చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. జర్నలిస్టు సంక్షేమానికి పాటుపడే ఏకైక యూనియన్ టియుడబ్ల్యుజేనని, జర్నలిస్టులందరు సమిష్టిగా పనిచేస్తేనే ఏదైనా సాధించవచ్చన్నారు. ఈ సందర్భంగా నాయకులకు రాజన్న స్వామి వారి మెమొంటోను, లడ్డూ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా 100 మంది సభ్యత్వం తీసుకున్నారు. నూతన సభ్యత్వంలో సంపత్, విజయ్, గోపాల్, రవి, మహ్మద్ రఫీ, గడాస్ ప్రసాద్, పెరక రవి, తోగరి కరుణాకర్, కొల్లూరి శ్రీనివాస్, జుట్టు మల్లేశం, పాశం భాస్కర్‌రెడ్డి, రసూల్, సయ్యద్ అలీ, నరేందర్, దూస రాజు, కోడం కనుకయ్య, తీగల మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.


రాష్ట్ర ఉపాధ్యక్షున్ని సన్మానిస్తున్న దృశ్యం

రాజన్నను దర్శించుకున్న మాజీ మంత్రి

వేములవాడ, జనవరి 3, మనం న్యూస్‌: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారిని బుధవారం మాజీ మంత్రి బస్వరాజు సారయ్యా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అద్దాల మండపంలో ఆయనకు అర్చకులు ఆశీర్వచనం గావించి స్వామి వారి ప్రసదాలను అందజేశారు.



హెడ్‌కానిస్టెబుల్‌కు పదోన్నతి



చందుర్తి, జనవరి 3, మనంన్యూస్‌: చందుర్తి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టెబుల్ ఖాజా మొయినొద్దీన్‌కు ఏఎస్ఐగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా హెడ్‌కానిస్టేబుల్ ఖాజామొయినొద్దీన్‌కు సీఐ విజయ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

బస్‌స్టేషన్ ఆధునీకరణకు రూ. 11 లక్షల మంజూరు

ఎల్లారెడ్డిపేట, జనవరి 3,మనం న్యూస్‌: ఎల్లారెడ్డిపేట మండల కేంద్ర ంలో బస్‌స్టేషన్ ప్రయాణ ప్రాంగణం ఆధునీకరణ చేయడం కోసం రూ. 11 లక్షలు మంజూరైయ్యాయి. ఇందులో భాగంగా ప్రయాణ ప్రాంగణాను జడ్పీటీసీ తోట ఆగయ్య, ఆర్టీసి ఎండి పరిశీలించారు. ప్రయాణ ప్రాంగణం కోసం మరో రూ. 10 లక్షలు ప్రపోసల్ పంపడం జరిగిందని జడ్పీటీసీ తోట ఆగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, ఏఎంసి చైర్మన్ అందె సుభాష్, సింగిల్ విండో చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు శంకర్ పాల్గొన్నారు.


బస్‌స్టేషన్ పరిశీలిస్తున్న దృశ్యం

రాజన్న ఆలయంలో మండల శివదీక్షలు ప్రారంభం


శివదీక్షను స్వీకరించిన స్వాములు

వేములవాడ, జనవరి 3, మనం న్యూస్‌: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి మండల శివదీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 5 గంటలకు స్వామి వారి కళాభవన్‌లో 200 మంది శివస్వాములు శివదీక్షలను స్వీకరించారు. ఈ సందర్భంగా గురుస్వాములు వాసాలమర్రి గోపి, తమ్మల భీమన్న, అర్చకులు సురేష్, నందగిరి బాను, శంకరయ్యలు అర్థమండల శివదీక్షలు ఈ నెల 22న సోమవారం వసంత పంచమి రోజున శివదీక్షలు స్వీకరి ంచాలని తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలల ఫీజు పెంపు నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

టివివైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కర్రె శ్రీధర్‌రెడ్డి

జమ్మికుంట మనంన్యూస్ (జనవరి 3): ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దాడిని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం వేసిన తిరుపతిరావు కమిటి ప్రైవేట్ పాఠశాలల్లో ప్రతి యేటా 10శాతం ఫీజులు పెంచుకోవచ్చు అనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ విద్యార్థి యువజన సమితి (టివివైఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కర్రె శ్రీధర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వేసిన కమిటి విద్యార్థుల పక్షాన కాకుండా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పక్షాన నిలిచి యేటా 10శాతం ఫీజులు పెంచుకోవచ్చునని పేర్కొనడం సిగ్గుచేటన్నారు. నాలుగు సమావేశాలు నిర్వహించిన తిరుపతిరావు కమిటి ఏ ఒక్క సమావేశంలోనూ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఏకంగా 10శాతం ఫీజులు పెంచుకోవడం అనేది విడ్డూరంగా ఉందన్నారు.రాష్ట్ర విద్యాశాఖ ప్రైవేట్ పాఠశాలలకు అనుకూలంగా ఉండి ఇప్పటి నుండే అడ్మిషన్లు చేసుకునేందుకు అనుమతులు ఇవ్వడం వెనుక ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేయాలనే కుట్రదాగివుందని పేర్కొన్నారు.వెంటనే తిరుపతిరావు కమిటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ,పేదవిద్యార్థులకు న్యాయంచేయాలన్నారు.అదేవిధంగా ఇప్పటి నుండి చేపడుతున్న ప్రైవేట్ పాఠశాలల అడ్మిషన్లకు అనుమతిని నిరాకరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వంశీ, రాజు,మహేష్, ఆశీష్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి జ్యోతిబాపులే జయంతి వేడుకలు

రాయికల్, జనవరి 03 (మనం న్యూస్‌): రాయికల్ మండల కేంద్రంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో బుదవారం సావిత్రి జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ ందర్భంగా కరస్పాండెంట్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ సావిత్రి జ్యోతిభాపూలే సేవలు మరవలేనివని అన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ లలిత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

రాయికల్, జనవరి 03 (మనం న్యూస్‌): మండలంలోని అల్లీపూర్ గ్రామంలో బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే తాటిపర్తి జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అయి వుండీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటలు రైతులకు 3ఫేజ్ కరెంటు సరఫరాచేస్తే, దానికి భాధ్యతా రాహిత్యంగా నిరంతర అవసరం లేదనడం అవివేకమన్నారు.అనంతరం ఎమ్మెల్యే దిష్టిబొమ్మను స్థానిక కఫీర్ ప్రాంతంలో దహనం చేశారు.ఈకార్యక్రమంలో నాయకులు బాలె శేఖర్, తిరుపతి, భీంరాజ్, సతీష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

-ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్ మనం న్యూస్:తిమ్మాపూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ముదిరాజ్ , ఒడ్డెర కాలని,మున్నూరు కాపు కమిటి హాల్లకు మరియు శ్మశాన వాటిక నిర్మాణానికి శంకు స్థాపన చేశారు.గ్రామంలో మురికి కాలువ వద్ద పైపు లైన్ నిర్మాణాన్ని,7 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ అభివృద్దే మా ధ్యేయమని ప్రతి గ్రామా గ్రామానికి శ్మశాన వాటిక నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.మిషన్ భగీరథ నీటిని మార్చి వరకల్లా అన్ని గ్రామాలకు అందిస్తామని అన్నారు.నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉల్లెంగుల ఏకానందం,సర్పంచ్ పుప్పాల కనుకయ్య,ఎంపిపి ప్రేమలత,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎడ్ల జోగిరెడ్డి,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కమిటి హాల్లకు, శ్మశాన వాటిక నిర్మాణానికి శంకు స్థాపన దృశ్యం

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వేడుకలు



ఆశ్రమంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

గోదావరిఖని,జనవరి 03, మనంన్యూస్ : తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని ఆర్‌సిఓ క్లబ్ సమీపంలోని ఆదరణ నిస్సహాయ పిల్లల ఆశ్రమంలో ఘనంగా సావిత్రి బాయి పూలే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి సభ్యులు పలువురు బాద్యులు మాట్లాడుతూ... భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు, సాహసోపేతమైన ఆదర్శవంతమైన వ్యక్తిత్వం కలిగిన మహిళగా సావిత్రిబాయిపూలేని కొనియాడారు. దేశంలో తొలి మహిళ విశ్వ విద్యాలయం స్థాపించక ముందే 1848లో తొలి మహిళ పాఠశాలను నడిపిన మహోన్నతమై వ్యక్తి సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా కో కన్వీనర్ తిప్పని రాజేందర్, జిల్లా అధికార ప్రతినిధి అందె సదానందం, జిల్లా కోశాధికారి ఆవుల రాజేష్, టీజెఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తోట హరిష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తోకల రమేష్, యూత్ జిల్లా కన్వీనర్ బొగ్గుల సాయికృష్ణ, జాగృతి జిల్లా పిఆర్ఓ మద్దెల శరత్, మహిళా విభాగం కన్వీనర్ పోగుల వకుళ, రామగుండం కార్పోరేషన్ కన్వీనర్ చిట్టవేన వేణు, నాయకులు వెంకటేష్, ప్రతాప్, హరిస్, ఆశ్రమ నిర్వాహకులు లక్ష్మి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాల విద్యార్థులను అభినందించిన ఎల్లాల

జగిత్యాల, జనవరి 03 (మనం న్యూస్): జగిత్యాల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి జిజ్ఞాస పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను, సూపర్‌వైజర్లను ప్రముఖ పిల్లల వైద్యులు సామాజిక సేవకులు డా॥ ఎల్లాల శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు. సావిత్రిబాయి పూలే జయంతిని స్మరిస్తూ, వారి కృషి ఫలితంగానే ఈరోజు విద్యార్థినిలు ఈవిధంగా చదువుకోగలుగుతున్నారన్నారు.జిజ్ఞాస రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులకు ఎటువంటి సాహయమైనా చేస్తానని సభాముఖంగా తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డా॥ కె కిషన్ మాట్లాడుతూ 16 విషయాలలో జరిగిన పోటీలలో ఎనిమిదింటిని కైవసం చేసుకోవడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు.ఈ ప్రాజెక్టుకోసం కృషిచేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు.వైస్ ప్రిన్సిపల్ వాసవి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుల వలన విద్యార్థినిలలో పరిశోధన శక్తి పెరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో గౌస్ షేక్, శకుంతల, జ్యోతిర్మయి, రాణి, నీరజ, స్వప్న, ఆర్షియ సుల్తానా, హుమేరా, విద్యార్థినిలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎల్లాల శ్రీనివాస్‌రెడ్డి

ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు



పూలమాల వేస్తున్న దృశ్యం

రామగుండం,జనవరి 03, మనంన్యూస్ : సావిత్రి బాయి పూలే జన్మదినం సందర్భంగా సేర్వోస్ ఇంటర్‌నేషనల్ సంస్థ పెద్దపల్లి జిల్లా మహిళా విభాగం కార్యవర్గ సభ్యురాలు సేర్వో బి.సుమలత ఆధ్వర్యంలో సేర్వోనారి పేరుతో 200 మంది మహిళ పూర్వ విద్యార్థులతో కలసి రామగుండంలోని సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుండి గురుకుల పాఠశాల వరకు పెద్దెత్తున్న ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహిళ శిశు సంక్షేమ శాఖ రీజినల్ కో ఆర్డినేటర్ మూల విజయరెడ్డి, కార్పోరేటర్ షమీమ్ సుల్తానా, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణలు పాల్గొని మాట్లాడుతూ.. సావిత్రిబాయి చేసిన సేవలను పలు రకాల ఉద్యమాలపై కొనియాడరు. ప్రతి ఒక్కరు సావిత్రిబాయి ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు..ఆనంతరం నూతన కమిటిని ఎన్నుకున్నారు.

గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి...

గన్నేరువరం జనవరి03 మనం న్యూస్: గన్నేరువరం మండలం ఎస్ఐ వంశీకృష్ణ పారువెల్ల గ్రామంలోని శ్రీలక్ష్మీ గణపతి స్వామి వారిని దర్శిం చుకుని,తరువాత గ్రామ పంచాయతి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావే శంలో మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరు శాంతి సామరస్యంతో జీవి ంచాలని,శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని తెలిపారు. గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయటకు ప్రజలందరు సహకరించాలని కోరారు .సంక్రాంతి పండుగ రోజు సిసి కెమెరాలు ప్రారంభించుకోవాలని పిలుప ునిచ్చారు.అందుకు ప్రజలందరు కూడా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు జయంత్,సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి,టిఆర్ఎస్ నాయకులు అలువాల కోటి,మాజీ సర్పంచ్ దేవయ్య,మాజీ ఎంపిటిసి తీగల మోహన్‌రెడ్డి,లింగంపెల్లి శ్రీనివాస్ ,మహిపాల్ రెడ్డి,బలరాంరెడ్డి,భూమ య్య,ఎల్లయ్య, పోచయ్య ,దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే 187వ జయంతి వేడుకలు

ధర్మారం,మనం న్యూస్:సావిత్రి బాయి పూలే 187వ జయంతి వేడుకలను పురస్కరించుకుని బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్మారం మండల చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యుడు తుమ్మ అమరేందర్ సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సాంఘీక విద్యా విప్లవానికి తన వంతూ కృషి చేసిన ప్రధమ మహిళ అని కీర్తించారు.ఈ కార్యక్రమంలో అనిల్,హరీష్,శ్రీనివాస్,సంతోష్,రమేష్,విజయ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో ప్రమాదంలో బాలుడి మృతి



మృతి చెందిన బాలుడు నితిక్

వెల్గటూర్, జనవరి 03 (మనం న్యూస్): ఆటో ప్రమాదంలో బాలుడు మృ తిచెందిన సంఘటన మం డలంలోని కొత్తపేట గ్రామ ంలో బుధవారం చోటుచేసు కుంది. బాలుడి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం 9 గంటలకు ట్రాలీ ఆటో (ఏపీ15టిసి5369)లో కుర్చీ లు అమ్ముకునేందుకు జగిత్యా లకు చెందిన సిరిగిరి రాజు కొత్తపేట గ్రామానికి వచ్చినాడు. కుర్చీలు అమ్ముకుని తిరుగు ప్రయాణంలో ట్రాలీ ఆటోను వెనకకు తిప్పు కునే సందర్భంలో ఆటో వెనకగా నున్న కొత్తపల్లి విజయ్ కుమార్ కుమారుడు కొత్తపల్లి నితిక్ (2) ఆటో వెనక భాగం తగిలి కింద పడిపోయాడు. నితిక్ తలకు తీవ్ర గాయం కావడంతో నితిక్‌ను ద్విచక్రవాహనంపై ధర్మారం ఆసుపత్రికి తీసుకెళ్ళగా పరిస్థితి విషమంగా ఉందని కరీంనగర్ తరలించాలని వైద్యుల సూచించారు.దీంతో ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా కరీంనగర్ తరలిస్తుండగా మార్గమద్యలో నితిక్ మృతిచెందినట్లు మృతుడి తండ్రి విజయ్ కుమార్ తెలిపారు.కాగా మృతుడి తండ్రి విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యప్తు జరుపుతున్నట్లు వెల్గటూర్ పోలీసులు పేర్కొన్నారు.

ఆటో డ్రైవర్స్ యూనియన్ కార్యాలయం ప్రారంభం



రామగుండం,జనవరి, 03, మనంన్యూస్ : రామగుండం మీసదు టర్నింగ్‌లో బుధవారం ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ కార్యాలయన్ని యూనియన్ గౌరవ అధ్యక్షులు కౌశిక హరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రామగుండం ఆటో యునియన్ కు ఎప్పుడు సహకరిస్తానని తనవంతు సహయ సహకారాలు అందిస్తానని తెలి పారు. ఈ కార్యక్రమంలో బాబయ్, కొమురయ్య, బాసిద్, మల్లయ్య, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

మట్టిరోడ్లు లేని గ్రామాలుగా మార్చుతాం

– ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



మానకొండూర్ (మనం న్యూస్)ః మానకొండూర్ నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని మట్టి రోడ్లు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ పేర్కొన్నారు.

మండలంలోని సదాశివపల్లి గ్రామంలో యాదవసంఘం భవన నిర్మాణానికి బుధవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచిస్తూ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. దక్షిణ భారతదేశంలోనే మొట్ట మొదటిగా మానేరు వాగుపై కరీంనగర్– సదాశివపల్లి

వరకు149 కోట్లతో నిర్మించే తీగల వంతెన తో సదాశివపల్లి గ్రామం భౌగోళిక చిత్రపటంలో నిలువడం గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో మహిళాసంఘం భవనం త్వరలో నిర్మిస్తానని హామీ ఇచ్చారు. మూడు నెలల్లో ఇంటింటికి తాగు నీరు అందిస్తామన్నారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు పలు సమస్యలు దృష్టికి తీసుకువెళ్ళగా వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలంటూ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎడ్ల సుగుణాకర్, గ్రామ సర్పంచ్ మాచర్ల లక్ష్మి–తిరుపతి, ఎయంసీ చైర్మన్ నగేష్, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ కూన శంకర్, నాయకులు నామాల శ్రీనివాస్, అనంతరెడ్డి, యాదవసంఘం సభ్యులు మొగిలి రాజు, మల్లేశం, పార్నంది కిషన్, దేవదాస్, ఎంపీడీఓ వెంకట్రాంరెడ్డి, పిఆర్ ఎఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

ఆటో, ద్విచక్ర వాహనం ఢీ

మహిళ మృతి.. పలువురికి గాయాలు





మృతిచెందిన మహిళ, గాయాలు అయిన యువకుడు

బెల్లంపల్లి టౌన్, జనవరి 3, (మనం న్యూస్) ః బెల్లంపల్లి, సోమగూడెం జాతీయ రహదారి మధ్యలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా, పలువురికి గాయాలు అయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం కన్నెపల్లి మండల కేంద్రానికి చెందిన గోమాస దేవాజీ కుటుంబీకులు ఆయన స్వంత ఆటోలో మంచిర్యాల ఆసుపత్రికి వెళ్ళి తిరిగి వస్తుండగా సోమగూడెం సమీపంలో వెనుకనుండి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టంది. ద్విచక్ర వాహనం అతివేగంతో ఢీకొట్టడంతో ఆటోపై నుండి ద్విచక్ర వాహనం వెళ్ళడంతో ఆటో, ద్విచక్ర వాహనం నుజ్జు, నుజ్జు అయ్యాయి. ఈ సంఘటనలో దేవాజీ భార్య గోమాస అనిత (25) అక్కడికక్కడే మృతి చెందగా, ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నా ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. మృతి చెందిన అనితకు ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు. అనిత మృతి పట్ల కన్నెపల్లిలో విషాదచాయలు అలుముకున్నాయి. కాసిపేట పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

అంగరంగ వైభవంగా లక్షపుష్పార్చన



కోరుట్ల,మనం న్యూస్ః కోరుట్ల పట్టణంలోని అతిపురాతమైన శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయములో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రోజున సాయంత్రం 7గంటలకు పూలంగిసేవ లక్షపుష్పార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఉత్సవముర్తులను పూలతో ప్రత్యేకంగా అలంకరణ ఆలయ పూజారి చిర్నంది నర్సింహచారి చేశారు.వేంకటేశ్వర భజన మండలి వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆలయ చెర్మెన్ లూగురి కిరణ్, ధర్మకర్తలు,జుంబర్తి రమేష్,సిరికొండ గొపాల్, వేంకటేశ్వర్లు, సుకన్య, ఆశొక్, నర్సయ్య,భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యోగాలకై నిరుద్యోగ దీక్ష



గంభీరావుపేట, మనం న్యూస్ః మండలం లోని ఎమ్ఆర్ఓ కార్యాలయం ముందు బిజెవైఎమ్ ఆధ్వర్యంలో రీలే నిరహార దీక్ష చేపాట్టారు. నాయకులు మాటట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఆడిన మాట తప్పిందని ఉద్యోగాల భర్తీ విషయంలో ఎంతో నిర్లక్ష్యం దొరణితో వ్యవహరిస్తుందని,ఉద్యాగం గురించి వేచి చుస్తే అవకాశాలు లబించక పొవడంతొ నిరుద్యొగులు అత్మహత్యలు చేసుకుంటు న్నారని తెలంగాణ వచ్చిన తర్వాత కూడా నిరుద్యొగుల వ్యధను ప్రస్తుత ప్రభు త్వం ఏమాత్రం పట్టించుకొవడం లేదని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మండల బిజెపి అద్యక్షుడు దేసాని కృష్ణ,బిజెవైఎమ్ మండల అధ్యక్షుడు గడ్డమిది ప్రసాద్ రెడ్డి,ఎల్లం వంశీగాడ్,హన్మంత్‌గాడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఐకి ఆత్మీయ సన్మానం



మానకొండూర్ (మనం న్యూస్) ః మండలకేంద్రంలోని విఠలేశ్వర ఆలయంలో మానకొండూర్ సీఐ బిల్లా కోటేశ్వర్‌కు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీఐకి ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ముందుగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి. శాలువాతో సత్కరిం చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అర్చకు లు గర్రెపల్లి వామన్‌కిషన్, రాజశేఖర శర్మ, సతీ ష్‌శర్మ, గుర్రం కిరణ్, గోపాల్, సత్యం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

బెల్లంపల్లిటౌన్, జనవరి 3,(మనం న్యూస్) ః నూతన సంవత్సరాన్ని పురస్కరించుకోని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బుధవారం హైదరాబాద్‌లో ఐటిశాఖ మంత్రి కేటిఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి అన్ని రకాల సహకరించాలని ఈ సందర్భంగా కేసీఆర్‌ను కోరారు.

మంద కృష్ణ అరెస్టుకు నిరసన

వెల్గటూర్, జనవరి 03 (మనం న్యూస్)ః శాంతియుతంగా ఎస్సీ వర్గీకరణ కోరుతూ మంద కృష్ణ మాదిగ చేపట్టిన దీక్షను బగ్నం చేయ డంపట్ల వెల్గటూర్ మండల ఎమ్మార్పీయస్ నాయకులు తమ నిరసన తెలిపారు.వర్గీకరణ కోరుతూ చేస్తున్న దీక్షలను నిరసన కార్యక్రమాలను కాలరాస్తున్న ప్రభుత్వ తీరును వారు తప్పుబట్టారు.మాదిగలను కించప రచేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని వారు అభిప్రాయపడా ్డరు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, వర్గీకరణ ఉద్యమాన్ని సాధించి తీరుతామని వారు ఈసందర్భంగా సవాల్ విసిరారు.అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకుని వెళ్ళకపోతే మాదిగలు రాష్ట్ర ప్రభుత్వాన్ని క్షమించరన్నారు. ఈకార్యక్రమంలో బోయిని మహేష్, మోకెనపల్లి అజయ్, మోకెనపల్లి శివ, మోకెనపల్లి శేఖర్, బోయిని భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

గుడిచెరువు కట్ట నిర్మాణం కోసం భూసర్వే



కట్ట నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో పాండురంగ

వేములవాడ, జనవరి 3, మనం న్యూస్ః వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి గుడి చెరువు కట్ట నిర్మాణం కోసం బుధవారం భూసర్వేను ఆర్డీవో పాండురంగ పరిశీలించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సుమారుగా 29 ఎకరాల స్థలాన్ని సేకరించాలని ఆదేశాలు రావడంతో స్థల పరిశీలన చేశామన్నారు. దేవస్థానం గుడిచెరువు కోసం గతంలోనే 33 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని వాటిలో భూములు కోల్పోతున్న కొంతమంది భూయజమానులకు నష్టపరిహారం ఇచ్చేందుకు అధికారులు ముందుకు రావడం జరిగిందన్నారు. ఇప్పటికే కొంతమంది భూయజమానులు పరిహారం కోసం ఒప్పుకొని సంతకాలు కూడా పెట్టడం జరిగిందని దీనిలో ఎకరాన 90 లక్షల నష్టపరిహారం కూడా అందజేస్తున్నామన్నారు. ఆయన వెంట తహసిల్దార్ నక్ర శ్రీనివాస్, సర్వేయర్ సత్యనారాయణ, వీఆర్వోలు, భూయజమానులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌గా రాహుల్ రాజ్

బెల్లంపల్లిటౌన్, జనవరి 3, (మనం న్యూస్) ః బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌గా రాహుల్‌రాజ్‌ను ప్రభుత్వం నియమించింది. బెల్లంపల్లి ప్రస్తుతం రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఉండగా ఆర్డీవోగా వీరన్న విధులు నిర్వహిస్తున్నారు. కొత్త జిల్లాల పునర్విభజనలో భాగంగా బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్ ఏర్పడింది. కాగా తొలిసారిగా సబ్ కలెక్టర్ హోదా అధికారిని నియమించడంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. కాగా బుధవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంపై ఉన్న బోర్డును తొలగించి, సబ్ మేజిస్ట్రేటి కార్యాలయంగా బోర్డు మార్చారు. కాగా త్వరలో రాహుల్‌రాజ్ భాద్యతలను స్వీకరించనున్నారు.

బోధన్ పట్టణంలో పర్యటించిన కమిషనర్



వార్డులో పర్యటిస్తున్న దృశ్యం

బోధన్,జనవరి 3 మనంన్యూస్ :బోధన్ పట్టణంలోని బుధవారం రోజున మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎవరైన బహిరంగ మల విసర్జచేయరాదని పట్టణాని స్వచ్ఛభారత్‌గా తీర్చి దిదేందకుప్రతి ఒక్కరు సహకరించాలని అయన సూచించారు. పట్టణంలోని పలు వార్డులోని అయన పర్యటించి వార్డుల్లో ప్రజలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదోడ్లు నిర్మించుకోవాల అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో బహిరంగ మల విసర్జనకు పాటుపడుతున్న పలువురిని మందలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యక్తి గత మరుగుదోడ్ల నిర్మాణం కోసం 12వేల రూపాయిలు మంజూరు చెస్తున్నారని ఇట్టి అవకాశాని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని స్వచ్ఛబోధన్‌కు సహకరించాలని అయన కోరారు.అయన వెంట మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

బోధన్‌టౌన్, జనవరి 3 మనంన్యూస్ :బోధన్ పట్టణంలోని బుధవారం రోజున సాత్రిబాయిపూలే 187 జయంతి సందర్భంగా బిజెపి, బిసిమోర్చ బోధన్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి మోర్చజిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌చారి మాట్లాడుతూ సాత్రిబాయిపూలే అశయాలకు అనుగునంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అయన అన్నారు. బిసిల అభ్యున్నతకి ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని అయన సూచిచారు. ఈ కార్యక్రమంలో బి.సి మోర్చ జిల్లా కార్యదర్శి గొడుగు దర్మాపురి, పట్టణ అధ్యక్షులు గుమ్ముల రమణ,సుభాష్, రామరాజు, బోద్దురవి, కడికెశివ, శ్రీకర్, సతీష్, విజయ్, శ్రీనివాస్ తదితరుల పాల్గొన్నారు.

రెండవ రోజుకు చేరిన ఎంఆర్‌పీఎస్ దీక్షలు



ఉపవాసదీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

బోధన్‌టౌన్, జనవరి 3 మనంన్యూస్ :బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎంఆర్‌పిఎస్ ఉపవాస దీక్షలు 2వ రోజుకు చెరుకున్నాయి. బుధ వారం రోజునఈ దీక్షలను ఉద్దేశించి ఎంఆర్‌పిఎస్ జాయతీయ కార్యదర్శి మాని కోలగంగాధర్, జిల్లా అధికార ప్రతినిధి సురేష్ మాట్లాడుతూ టి.ఆర్.ఎస్ ప్రభుత్వం వర్గీకరణకు అనుకులం మేనన్ని అని ప్రకటనలో చిత్తశుద్ది ఉంటే ప్రస్తుతం జరుగుతుంన్న సమావేశాలలో ఈ నెల 5వ తేదివరకు కోనసాగుతాయని కెసి ఆర్ మాదిగల పట్ల ప్రేమ ఉంటే పార్లమెంట్ సమావేశం ముగిసేలోపు ముఖ్య మంత్రి నాయకత్వంలో అఖిల పక్షాన్ని ఢీల్లీకి తీసుకువెల్లి కేంద్రం పై ఒత్తిడి తీసు కురావాలని వారు కోరారు. లేని యడల టిఆర్ఎస్ ఎంపిల ద్వారా పార్లమెంట్‌లో ఎసి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ దీక్షలో గంగాధర్, అడాకుల తిమ్మప్ప, సాయిలు, శంకర్, నర్సిములు, నర్సింగ్‌రావు, లక్ష్మణ్, పోశెట్టి, గంగాధర్, సాయిలు, రాజు తదితరులు దీక్షలో కూర్చున్నారు.

టివియువి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న టివియువి నాయకులు

కామారెడ్డి ప్రతినిధి, జనవరి 3, మనం న్యూస్: సావిత్రిబాయి పూలే జయంతిని 187వ జయంతిని పురస్కరించుకొని స్థానిక జివిఎస్ కళాశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి జడల రజనీకాంత్ మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. చదువుల తల్లి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సంఘ సంస్కర్త, సావిత్రి బాయి పూలే అని విద్యార్థులకు తెలిపారు. జిల్లాలో ఎస్పి, డిఎస్పి, డిఇఓ, డిపిఆర్ఓ, ముఖ్య పదవులు, అధికాలున్న వారిలో మహిళలే వున్నారని విద్యార్థులకు తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థినులు ఉన్నత శిఖరాలను ఎదగాలని సూచించారు. మహిళ స్వశక్తిలో, ధైర్యంతో ముందుకెళ్తనే మహిళలు అభివృద్ధి చెందుతారని, సావిత్రి బాయి పూలే ఆశయ సాధన కోసం పలు విద్యార్థినులు ఆమె అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విజయ్, సాయికృష్ణ, రాజు, క్రాంతి, అధ్యాపకులు సునీత, పద్మ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

భీం కోరెగావ్ దళితులకు న్యాయం చేయాలి

ఆసిఫాబాద్, జనవరి 3, (మనం న్యూస్) : స్థానిక మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన టి-మాస్ కౌన్సిలింగ్ సమావేశంలో మహారాష్ట్రలోని భీం కోరెగావ్ దళితుల విజయ స్థూపానికి నివాళులు అర్పించేందుకు వెళ్తుండగా వారిపై దాడి చేసి, వాహనాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టి-మాస్ ఫోరం జిల్లా చైర్మన్ పెద్దపల్లి కిషన్‌రావు డిమాండ్‌చేశారు. టి-మాస్ ఫోరం జిల్లా కన్వీనర్ నైతం రాజు మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విడుదల చేసినట్లే చేసి, మళ్ళీ నిన్న అరెస్టు చేయడం తగదన్నారు. అరెస్టులో ఉద్యమాన్ని అపలేరని, బేషరతుగా మందకృష్ణను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి, పూల జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని దేశంలోని మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి అని, మహిళల విద్యకు అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ఈ సమావేశంలో టి-మాస్ కౌన్సిల్ సభ్యులు సిడం అర్జుమాస్టర్, జిల్లా స్టీరింగ్ కమిటి సభ్యులు నీకోడే రవీందర్, రేగుంట కేశవ్, లోకేష్, దినాకర్, కార్తీక్, రాజన్న, కోకన్వీనర్ కోటశ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీఎంపేపర్ మిల్లులో రెండో రోజు కొనసాగిన కార్మికుల శ్రమదానం

కాగజ్‌నగర్, జనవరి 3, (మనం న్యూస్) : శ్రమదానం చేయడం సామాజిక సేవలో భాగమని సిర్పూర్ పేపర్‌మిల్లు కార్మికులు అభిప్రాయడ్డారు. బుధవారం పేపర్‌మిల్లులో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లులో ఉన్నటువంటి చెత్తా చేదారం, పిచ్చిమొక్కలు, ముల్ల కంపలను తొలగించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎస్పీఎం పునర్వైభవం వచ్చే అవకాశం ఉండడం, పలు పెద్ద కంపెనీలు, ఎస్పీఎంను సందర్శించనున్న సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శ్రమదానంలో పాల్గొన్న కార్మికులకు సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప ఉచిత భోజనం కల్పించడం అభినందనీయం అని వారు అన్నారు. సుమారు 200 మందికి పైగా కార్మికులు రెండు రోజులుగా శ్రమదాన కార్యక్రమం చేస్తూ ఎస్పీఎం పునర్వైభవం తీసుకరావాలని అహర్నిశలు శ్రమిస్తున్నామని తెలిపారు.

ఎంపీటీసీ నామినేషన్ల తిరస్కృతి

కౌటాల, జనవరి 3, (మనం న్యూస్) : కౌటాల ఎంపిటిసి స్థానానికి మొత్తం 16 నామినేషన్లు ధాఖలు కాగా, బుధవారం నిర్వహించిన స్క్రూటినిలో 3 నామినేషన్లు తిరస్కృతి అయ్యాయి. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి సీతారాంనాయక్ తెలిపారు. మొత్తం పది మంది అభ్యర్థులు 16 నామినేషన్లు దాఖాలు చేయగా, 3 నామినేషన్లు తిరస్కృతి కావడంతో 13 నామినేషన్‌లు మిగిలాయి. నామినేషన్లు అభ్యర్థులు తోడెల్లి పుష్పలత, దోబే స్వప్న, శంకరబాయ వారి నామినేషన్ పత్రాలు సరిగ్గా నింపకపోవడంతో తిరస్కృతి అయినట్లు తెలిపారు.

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



చొప్పదండి, మనం న్యూస్:మండలంలోని దేశాయిపేట తెలంగాణ జాగృతి గ్రామ కన్వీనర్ పచ్చిమట్ల తిరుపతి అధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జాగృతి నియోజకవర్గ కన్వీనర్ మ్యాకల తిరుపతి హాజరై సావిత్రి బాయి మన దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలని గొప్ప సంఘ సంస్కర్త మాత్రమే కాకుండా ఆమె బిన్న వర్గాల అభ్యున్నతికి కులమతాలకు అతీతంగా కృషి చేశారని అన్నారు.అదేవిదంగా పైరోస్ మండల శాఖ ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజయ్య,పిట్టల సత్యం,వడ్లూరి తిరుప తి,నూనె చందు,మాద్ద వినయ్,మనోహర్ జలపతి,వెంకటే ష్,శ్రీని వాస్,ప్రశాంత్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నేస్తాలీ డైరీలు.. జ్ఞాపకాలు పదిలాలు..

-మార్కెట్‌లో వన్నె తగ్గిన డైరీల అందం
-డైరీ రాయడంలో జాగ్రత్తలు అవసరం
-ఆన్‌లైన్‌లోను డైరీ



కోనరావుపేట, జనవరి 3 (మనం న్యూస్): ఉరుకుల పరుగుల జీవితంలో కాలమనేది ఓ అందమైనా వస్తువు.. జీవితమనే హార్డ్‌వేర్‌లో ఇదో భాగంగా మారింది. సమయానికి సంబం దించిన విలువైనా సూత్రం ఏదైనా ఉందంటే వెళ్లిపోయిన సమయం. కాలం ఎన్నటికీ తిరిగి రాదనీ గ్రహించడం. అద్దం మనిషి ముఖాన్ని ప్రతిబింబిస్తుంది. అలాగే మన జీవిత పయనం లో ఎన్నో అనుభవాలు, ఎన్నో అనుభూనుతులు కలుగుతుంటాయి. జీవితం హాయిగా సాగిపోతు న్నప్పుడు మనిషికి యవ్వనమైనా, వృద్ధాప్యమై నా ఒక్కటే. కానీ అది దుర్భరమైనప్పుడే భార మవుతుంది. అలాంటి ఎన్నో భారాలను, హా యిగా సాగిపోయిన కాలంలోని అనుభూతుల ను ఒక చోట అక్షరాలతో పొందుపరిస్తే, కొంత కాలానికి అనుభూతుల సమాహారంగా మిగులు తాయి. డైరీలు ఇప్పుడు మార్కెట్‌లో అనేక రకా లుగా లభ్యమవుతున్నాయి. ఈ కొత్త సంవత్స రంలో డైరీలను రాయడానికి ముందండుగు వే ద్దాం. డైరీలు రాయడానికి నిబంధనలు, నియ మాలు లేవు.. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఎం తో మంచింది. అవి ఎంటో తెలుసుకుందాం..

డైరీ రాయడం ఎలా మొదలు పెట్టాలి...

బుక్ షెల్లరు నుంచి ఇష్టమైనా రంగులతో మీకు అనువైనా సైజుల్లో ఉండే డైరీని కొనుగోలు చేయాలి. ఈ డైరీ మీ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిం చేలా ఉండాలి. డైరీ కొనుగోలు చేసిన తరువాత మీకు నచ్చినట్లుగా అలకం రించుకోవచ్చు. మొదటి పేజీలో మీ గురుంచి రాసుకోవాలి. మీ పేరు, వయస్సు, వృత్తి, ఇష్టాలు, స్నేహితులు, ఇతర వివరాలు రాసుకోవాలి. డైరీని మీకు నచ్చిన రాతతో రాసుకోవచ్చు. డైరీ రాయడం ప్ర తి రోజు ఒక నిర్దిష్టమైనా సమయాన్ని ఏర్పాటు చేసుకోవడం మంచింది. చాలా మంది ఏలా రా యలో తోచక ప్రారంభించిన వారం రోజుల కే ముగిస్తారు. కొందరు చిట్టా పద్దులు, వడ్డీ లెక్క లకు డైరీలను పరిమితం చేస్తారు. డైరీలో ప్రతి రోజు ఎక్కడ ఉన్నారు. ఏ సమయంలో ఉన్నా రు. మీకు కలిగిన అనుభూతులు రాసుకోవాలి, కానీ పాత పుస్తకాలతో పాటు డైరీలను కిలోల చొప్పున అమ్మివేస్తారు. కానీ డైరీలను మన జీవన ప్రయాణానికి నేస్తాలుగా భావించి భద్ర పరుచుకోవాలి..

డైరీ రాయడంలో కొన్ని జాగ్రత్తలు..

ఒకరి డైరీ చదవడం సభ్యత కాదనీ, కు టుంబ సభ్యులతో పాటు సమాజం అంగీకరి స్తున్న వాస్తవం. ఈ విషయాలను మరిచి కొంద రు చదవడానికి ప్రయత్నిస్తారు. డైరీని జాగ్రత్ త్గా పెట్టుకోవడం మంచింది. డైరీ వ్యక్తిగతమ నీ, ఎవరూ చదవవద్దనీ హెచ్చరించవచ్చు. కు టుంబ సభ్యులు, ఆత్మీయుల గురించి నెగిటివ్ విషయాలు డైరీలో రాయకపోవడం మంచింది. రాయాల్సి వస్తే బాగా ఆలోచించడం మంచిది. భవిష్యత్తులో గొడవలు వచ్చే అవకాశాలు కూ డాల లేకపోలేదు. ఎవరికి డై రీ దొరికినా ఎట్టి పరిస్థితుల్లో చదవకుండా మొదటి పేజీలోని చిరునామా చూసి పంపిచడమో, ఫోన్ చేసి అందించడమో చేయాలి.

యువతీ, యువకులు..

యువతీ, యువకులు ప్రధానంగా తమ ల క్ష్యాలు, సాకారమైన కలలను డైరీలో రాసుకో వాలి. ఆత్మీయులు, స్నేహితులు వారితో పంచు కున్న అనుభూతులను పొందుపరచవచ్చు. దంపతులు వేరు వేరుగా డైరీలు రాసుకుం టారు. కా నీ చిన్నారుల డైరీ ఒకటి ఏర్పాటు చేసి, వారి ముచ్చట్లను ఇద్దరు కలిసి రాస్తే సరదాగా ఉంటుంది. పిల్లలు లేచి నిలుబడి తొలి అడుగు వేసే నాటి నుంచి వారు ఎదిగే తీరు రాస్తే వారు పెద్దవాళ్లగా మారిన తరువాత వారికి ఒక తియ్యటి అనుభూతిని అందించిన వార మవుతాం...

డైరీ ప్రయోజనం ఏమింటే..

పని చేస్తూ ఉండి ఆందోళన చెందిన వ్యక్తి పనిలో పడి తనని తాను మరిచిపోతాడు. దయార్థ హృదయంతో చేప్పే మంచిమాటలు ఎన్నో మనం డైరీల్లో పొందుపరుస్తాం. గుండెను పిండిసే చేదు అనుభవాలను, ఆవేదన లను రాసు కుంటాం. కానీ డైరీ రాయడం వల్ల గత యేడా ది కాలంలో మనం అనుభవించిన ఇబ్బందులు, వేదనలు ఆయా తేదీలు గుర్తు చేసుకునే వీలుంటుంది.

విద్యార్థులకు మంచిగా ఉపయోగం..

కళాశాల విద్యార్థులు తమ స్నేహితుల గురించి, స్ఫూర్తినిచ్చిన ఉపాధ్యాయుల గురించి రాసుకోవచ్చు కళాశాలలో జరిగే సరదా సంఘ టనలు రాసుకోవాలి. గత సంవత్సరం విఫల మైనా అంశాలను రాసుకోని ఈ యేడాది లక్ష్యాలను నిర్థేశించుకోవాలి. సెలవుల్లో నాన మ్మ, అమ్మమ్మ ఊర్లకు వెళ్లితే ఇతర పర్యాటక కేంద్రాలకు వెళ్లితే ఈ వివరాలను రాసు కోవాలి..

ఈ డైరీలు వచ్చాయి...

అధునికత సాంకేతికను అందిం చిపుచ్చుకోని అవసరాలు పెరిగిన తర్వాత పాత డైరీ విధానం పై యువతీ,యువకులు ఆసక్తి చూపడం లేదు. ఈ డైరీలు రావడంతో వాటి పై ఆసక్తి చూపుతున్నారు. ఎలాంటి వ్యయప్ర యాసలకు ఇబ్బంది లేకుండా ,సురక్షితంగా ఈ డైరీ ఉపయోగపడుతుంది. పాత బడడం, చిరిగి పోయే సమస్యలు ఉండకపోవడంతో కంప్యూట ర్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్లెట్‌లను ఉపయోగిం చుకోని, డైరీ రాసుకునే సదుపాయాన్ని ఉపయో గించుకుంటున్నారు. అంతేకాకుండా పాస్‌వర్డ్ ద్వారా మరొకరు డైరీని చదివే వీలు లేకుండా ఉంటుంది.

ఆయకట్టుకు నీటి విడుదల

నీటిని విడుదల చేసిన ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్



తిమ్మాపూర్ మనం న్యూస్:మండలంలోని ఎల్ఎమ్‌డి డ్యాం నుండి దిగువ ఆయకట్టుకు బుధవారం ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ నిటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు నీటిని వృదా చేయకుండా పంటలకు అవసరమైనంత నీటిని వినియోగించుకోవాలని అన్నారు. ఆరుతడి పంటలకు మాత్రమే నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.ఎల్ఎమ్‌డి కింద లక్ష 60 వేల ఎకరాలకు సాగునిరందించడమే లక్ష్యమని ఈ నీటిని మార్చి 20 వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఎల్ఎమ్‌డి నీటి సామర్థ్యం 24 టీఎంసిలు కాగా 14.3 టీఎంసీల నీరు మాత్రమే డ్యాంమ్‌లో ఉందని నీరు సంవృద్ధి లేక నీటిని దిగవకు తక్కువ వదులుతున్నామని నీటి ప్రవాహం చివరి ఆయకట్టుకు సాగు నీరందడానికి రైతాంగం సహకరించా లని అన్నారు.కరీంనగర్‌లో రైతులు వ్యవసాయ రంగానికి నీరు ఉపయోగిం చుకుంటారని వరంగల్‌కు త్రాగు నీటికి మాత్రమే ఉపయోగపడుతుందని అన్నారు. కాలువకు రైతులు ఎలాంటి గండి కొట్టకుండా సరైన పద్దతిలో నీ టిని వాడుకుంటూ పంటలు పండించుకోవాలని అన్నారు.నిరంతర విద్యుత్ కు ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ప్రభుత్వం ఇచ్చి న హామీలను నెరవేర్చిందని రైతుల అబివృద్దే ప్రభుత్వ ద్యేయమని నిరంతర విద్యుత్ సాదించిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని అన్నారు.రైతులు అటో మెటిక్ స్టాటర్లు తీసేసి సరైన క్రమంలో వినియోగించుకోవాలని మాట్లాడారు.

చాలా కష్టపడి ఎల్ఎమ్‌డికి నీటిని తెచ్చారని ఈ నీటిని అందరూ సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో ఎంపి వినోద్‌కుమార్, ఎమెల్యే గంగుల కమలాకర్, రసమయి బాలకిషన్,ఎమ్ఎల్‌సి నారదాస్ లక్ష్మ న్‌రావు,జడ్‌పి చైర్ పర్సన్ తుల ఉమ,సిఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం



జగిత్యాల, జనవరి 03 (మనం న్యూస్)ః రోళ్ళవాగు ప్రాజెక్టు ఆధునీకరణలో భూములు కోల్పోతున్న రైతులకు మెరుగైన పరిహా రం అందిస్తామని జిల్లా కలెక్టర్ డా॥ ఎ. శరత్ అన్నారు.బుధవారం ఆయన సారంగాపూర్ మండల కేంద్రంలో రోళ్ళవాగు భూ నిర్వాసి తులతో రోళ్ళవాగు భూసేకరణ జిల్లా కమిటీ సమావేశమై పరిహార చెల్లింపు పై రైతులతో చర్చలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాల కోసం భూసేకరణ అవశ్యకత పెరిగిందన్నారు.రైతులు పెద్ద మనసుతో భూములు ఇవ్వడం అభినంద నీయమన్నారు.ప్రభుత్వ యంత్రాంగం ద్వారా నిర్వాసిత రైతులకు ఎంత మేరకు సహాయం చేయగలమో అంత చేస్తామని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు నెం. 128 ప్రకారం భూములు కోల్పోతున్న రైతులతో సంప్రదింపులు జరిపి పరిహారం నిర్ణయిస్తున్నారన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎకరాకు రూ. 7.50 లక్షలుగా నిర్ణయించగా భూములు కోల్పోతున్న రైతులందరు తమ సమ్మతిని తెలిపారు. పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు చేపడతామని అన్నారు. భూసేకరణలో ఏ రైతుకు ఎంత మేర భూమి సేకరణలో కోల్పోతున్నాడో ఖచ్చితమైన పరిశీలన చేసి తదనుగుణంగా పరిహారం చెల్లిం పు చేస్తామన్నారు.అభివృద్దిలో తమ భూమిని త్యాగం చేస్తున్న రైతు లను ఈసందర్భంగా కలెక్టర్ అభినందించారు.ఈకార్యక్రమంలో జేసీ రాజేశం, జగిత్యాల ఆర్డీఓ నరేందర్, సోమేశ్వర్, శత్రునాయక్, ఎం పీపీ కొల్ముల శారద, జడ్పిటీసీ భుక్య సరళ, పీఏసీయస్ చైర్మెన్ సాగి సత్యంరావు, పోతారం సర్పంచ్ బైరి మల్లేశం, అధికారులు తదిత రులు పాల్గొన్నారు.